



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 18-06-2022 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 232 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - కెజిహెచ్ లో పలు వార్డులలో తిరిగి పరిశీలించిన జిల్లా ఇంఛార్జి మంత్రి విడదల రజిని

### - రోగులను కలిసి వైద్య సేవలపై ఆరా - విభాగాధిపతులతో సమీక్ష




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కె.జి.హెచ్ కు వచ్చే రోగులకు అత్యుత్తమ వైద్య సేవలను అందించాలని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్యా శాఖామంత్రి విడదల రజని వైధ్యులకు సూచించారు.

శుక్రవారం ఉదయం మంత్రి కె.జి.హెచ్ ను డి.ఎం.ఇ, రాఘవేంద్రరావు, జిల్లా కలక్టరు డా.ఎ.మల్లిఖార్జున లతో కలసి క్యాజువాల్టీ, భావనగర్, గైనిక్ వార్డు, సి.ఎస్.ఆర్ బ్లాకులను తిరిగి పరిశీలించి రోగులతో మాట్లాడి అక్కడ అందుతున్న వైధ్యసేవలు, మందులు, ల్యాబ్ టెస్టులు తదితర విషయాలపై వివరాలను తెలుసుకున్నారు.

ముందుగా క్యాజువాల్టీ వార్డులో అత్యవసర విభాగం సందర్శించి, వార్డులో ఉన్న రోగులను పరామర్శించి వారికి ఏమైనా యిబ్బందులు ఉన్నాయా అని అడిగి త్సెసుకున్నారు. అక్కడి వైధ్యులకు తగు సూచనలు చేసారు. కెజిహెచ్ లో ఉన్న గిరిజన సేవ మరియు సహకార కేంద్రం సందర్శించి అక్కడ పని చేస్తున్న డాక్టర్లు, అధికారులతో కేంద్రం పని తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం భావనగర్ వార్డులో రూ. 14 లక్షలతో ఆధునికీకరించిన ఎ.ఎం.సి.యు విభాగం ప్రారంభించారు. వార్డులో పని చేస్తున్న డాక్టర్లతో మాట్లాడి,

తరువాయి 2లో..



## జాబ్ క్యాలెండర్‌లో మిగిలిన 8వేలకుపైగా

## పోస్టులు సత్వరమే భర్తీ

- ఉన్నత విద్యలో ఖాళీల భర్తీ పైనా దృష్టి - పోలీసు రిక్రూట్‌మెంట్‌పై కార్యాచరణ

2021-22 జాబ్ కాలెండర్ ద్వారా మొత్తంగా 39,654 మంది నియామకం




అమరావతి (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జాబ్ క్యాలెండర్‌పై సమీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా ఏడాది కాలంగా జరిగిన రిక్రూట్‌మెంట్, ఇంకా భర్తీచేయాల్సిన పోస్టులపై అధికారులతో సీఎం వైఎస్ జగన్ సమగ్రంగా సమీక్షించారు. జాబ్ క్యాలెండర్‌లో భాగంగా రిక్రూట్ చేసిన పోస్టుల వివరాలను సీఎం జగన్‌కు అధికారులు నివేదించారు. బ్యాక్‌లాక్ పోస్టులు, ఏపీపీఎస్‌సీ, వైద్య, ఆరోగ్య - కుటుంబ సంక్షేమశాఖ, ఉన్నత విద్య తదితర శాఖల్లో జరిగిన, జరుగుతున్న రిక్రూట్ మెంట్‌ను సమగ్రంగా సీఎం జగన్ సమీక్షించారు.

**2021-22లో 39,654ల పోస్టుల భర్తీ:**

2021-22 ఏడాదిలో 39,654 పోస్టులను భర్తీచేసినట్టుగా వెల్లడించిన అధికారులు. ఒక్క వైద్య ఆరోగ్యశాఖలోనే 39,310 పోస్టులు భర్తీ. గుర్తించిన 47,465 పోస్టుల్లో 83.5 శాతం పోస్టుల రిక్రూట్‌మెంట్ ఈ ఒక్క ఏడాదిలో పూర్తి. 16.5శాతం పోస్టులను, అంటే సుమారు 8వేల పోస్టులు ఇంకా భర్తీచేయాల్సి ఉంది. భర్తీచేయాల్సిన పోస్టుల్లో 1198 పోస్టులు వైద్య ఆరోగ్యశాఖలోనే ఉన్నాయి.

**రిక్రూట్ మెంట్‌పై సీఎం ఆదేశాలు..** 2021-22

తరువాయి 2లో..

## రణరంగంగా మారిన

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

- అగ్నిపథ్‌ను నిరసిస్తూ ఆందోళన చేపట్టిన యువత
- ముందుగా రైల్‌రోకోతో ప్రారంభమైన నిరసన
- క్షణాల్లో అదుపు తప్పిన ఆందోళన
- పార్సిల్ కార్యాలయంపై దాడి
- రైల్వేట్రాక్‌పై బైకులు, స్కూటర్లు దగ్ధం
- ఈస్ట్‌కోస్టు ఎక్స్‌ప్రెస్‌కి నిప్పు
- ఆందోళనతో పరుగులు తీసిన ప్రయాణికులు
- భారీగా చేరుకున్న పోలీసులు బలగాలు
- సికింద్రాబాద్‌లో అగ్గిరాజేశారు.. వందల కోట్ల ఆస్తి నష్టం!
- క్రమంగా అదుపులోకి వస్తున్న పరిస్థితులు



హైదరాబాద్: ఆర్మీలో స్వల్పకాలిక సర్వీసుల పేరుతో వచ్చిన అగ్నిపథ్ పథకాన్ని నిరసిస్తూ గురువారం దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం సికింద్రాబాద్ స్టేషన్ దగ్గర ఆందోళన చేపట్టేందుకు ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు చేరుకున్నారు. అగ్నిపథ్‌ను రద్దు చేయాలంటూ స్టేషన్ ఆవరణలో నినాదాలు చేశారు. ఆ తర్వాత ఒకటో నంబరు ప్లాట్‌ఫారమ్‌పైకి చేరుకున్ని బయలుదేరేందుకు సిద్ధంగా ఉన్న రైలు ఇంజను ఎదుట బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమం అంతా సవ్యంగా సాగిపోతుందనునే దశలో ఒక్కసారిగా అదుపు తప్పింది.

**అదుపు తప్పింది**

అప్పటి వరకు ప్రశాంతంగా ఆందోళన చేస్తున్న యువకుల్లో కొందరు అదుపు తప్పారు. రైల్వే ఆస్తులపై దాడులకు తెగబడ్డారు.

దీంతో ఒక్కసారిగా పరిస్థితి మారిపోయింది. ఇదంతు ఉదయం 9 గంటల సమయంలో మొదలైంది. యువకుల ఆందోళను అదుపు చేసేంత రైల్వే బలగాలు అందుబాటులో లేకపోవడంతో ఒక్కసారిగా అదుపు తప్పిన ఆందోళన బీభత్సంగా మారిపోయింది. నిమిషాల వ్యవధిలోనే ఒకటో నంబరు నుంచి మూడో నంబరు ఫ్లాట్‌ఫారమ్ వరకు రణరంగంగా

తరువాయి 2లో..

## ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

### రెండో అధికార భాషగా ఉర్దూ

### అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ప్రభుత్వం నోటిఫికేషన్

అమరావతి: రాష్ట్రంలో ఉర్దూను రెండో అధికారిక భాషగా గుర్తిస్తూ ప్రభుత్వం గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్ అధికార భాషల చట్ట సవరణ-2022కు సంబంధించి మార్పులు వెంటనే అమల్లోకి వస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మార్చిలో నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో ఉర్దూకు రెండో అధికార భాష హెూదా కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం


తరువాయి 2లో..






## ఎవరైనా అలా చేస్తే.. తగిన సమాధానం చెబుతాం

### రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్



శ్రీనగర్: జమ్మూ-కశ్మీర్‌లో శాంతికి విఘాతం కలిగించేందుకు పాకిస్థాన్ నిరంతరం కుట్రలు చేస్తోందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆరోపించారు. అయితే.. ఎవరైనా దేశ ఐక్యత, సమగ్రతను దెబ్బతీసేందుకు యత్నిస్తే.. తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. కశ్మీర్‌లో శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించేందుకు గాను రెండు రోజుల పర్యటన నిమిత్తం మంత్రి గురువారం ఆయన శ్రీనగర్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలోనే బారాముల్లాలో జిల్లాలో భద్రతా బలగాలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. 'పొరుగు దేశం ఎప్పుడూ భారత వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతోంది. గతంలోనూ ఉగ్రవాద కార్యకలాపాలు

తరువాయి 2లో..

## దేశ సంపదను ధ్వంసం చేయకండి

### కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్




న్యూఢిల్లీ: అగ్నిపథ్ నిరసనల్లో భారత రైల్వే వ్యవస్థ దెబ్బ తింటున్న పరిస్థితులు చూస్తున్నాం. ఈ తరుణంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. "యువతకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. నిరసనలను హింసా త్మక మార్గంలో వెళ్లనివ్వకండి. రైల్వే ఆస్తుల్ని ధ్వంసం చేయకండి. రైల్వేస్ దేశానికి ఆస్తి" అని జాతీయ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారాయన, ఇదిలా ఉంటే.. ఇప్పటిదాకా జరిగిన అగ్నిపథ్ నిరసనల్లో పలు రైళ్లకు నిరసనకారులు నిప్పుపెట్టారు. అలాగే పదుల సంఖ్యలో రైళ్లను ధ్వంసం చేశారు. కోట్ల విలువైన రైల్వే ఆస్తులను నాశనం చేయడంతో పాటు ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించారు నిరసనకారులు.

# ప్రజా సమస్యలపై గంకల కవిత అప్పారావు వార్డ్ పర్యటన

## - చిరు వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్న గంకల



కంచరపాలెం (విజయభాను న్యూస్): ఉత్తర నియోజకవర్గం 48వ వార్డులో వార్డ్ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు వార్డులో గల వివిధ గ్రామలలో పర్యటించారు.ఈ సందర్భంగా గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వార్డులో ఎక్కడ పడితే అక్కడ గోతులు తవ్వేసి వదిలేసారని పిర్యాదు తలేత్తడంతో పర్యటన చేసి సంబందిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం చూపమని కోరారు.ఇందులో భాగంగా వార్డులో గల చిరు వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకన్నారు.రోడ్లు తవ్వి వదిలేయడం వలన వ్యాపారాలకు ఆటంకం కలుగుతుందని, వీటి వలన ఇబ్బందులు ఎదురుకుంటునామాని తెలిపారు.ఈ సందర్బంగా గంకల మాట్లాడుతూ రోడ్లు గుంతలు పుడ్చే విధంగా సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. చిరు వ్యాపారులు ఎటువంటి ఇబ్బంది కల్గిన తక్షణమే తనను సంప్రదించాలని గంకల కోరారు.వ్యాపార ప్రదేశాల చుట్టూ గల పారిశుద్యం పై అడిగి తెలుసుకున్నారు.

గంకల చిరు వ్యాపారుల వద్దకు వచ్చి సమస్యలు అడిగి తెలుసుకోవడం పట్ల గ్రామస్తులు హార్షం వ్యక్తం చేసారు.

# రాండ్‌స్టాడ్ బృందం గీతం సందర్శన

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : ప్రముఖ ఉద్యోగ నియామక సంస్థ రాండ్‌స్టాడ్ బృందం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని గురువారం సందర్శించింది. సంస్థ ఉపాధ్యక్షుడు నవీన్ వర్మ నేతృత్వంలో రాండ్‌స్టాడ్ బృందం గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ అధికారులతో సమావేశం అయింది. ఈ సందర్భంగా రాండ్‌స్టాడ్ ఉపాధ్యక్షుడు నవీన్ వర్మ మాట్లాడుతూ భవిష్యత్తులో దేశ వ్యాప్తంగా తమ శాఖలను విస్తరించే ప్రణాళికలో ఉన్నామని ముఖ్యంగా విశాఖలో 150 సీటింగ్ సామర్ధ్యంతో నూతన కార్యాలయం ప్రారంభించే ఆలోచన ఉందని తెలిపారు. గీతంతో కలిసి పనిచేయడానికి ఆసక్తితో ఉన్నామన్నారు. గీతం కెరీర్ కౌన్సిలింగ్ డైరక్టర్ కంచర్ల ఉమాదేవి మాట్లాడుతూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, సైన్స్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, పారామెడికల్ విభాగాలలో మానవ వనరులకు శిక్షణ ఇస్తోందన్నారు. ఏటా 5 వేల మందికి పైగా గీతం విద్యార్థులు వివిధ కంపెనీలు నిర్వహించే ప్రాంగణ నియామకాలలో సత్తా చాటుతున్నారని వివరించారు. గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డిప్యూటీ డైరక్టర్ ప్రవీణ్ సైవాల్ మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గీతం కెరీర్ గైడెన్స్ డైరక్టర్ ఎ.శ్రీరామ్ ప్రసంగించారు. గీతం కెరీర్ ఫుల్‌ఫిల్‌మెంట్ అధికారులు ఎ.వెకటేశ్, ఆర్.ప్రభ తదితరులు పాల్గొన్నారు.

# 18న ఏపీ పాలిసెట్ ఫలితాలు విడుదల..

విశాఖపట్నం (విజయభాను న్యూస్) :

ఏపీ పాలిసెట్-2022 ఫలితాలను జూన్ 18వ తేదీన విడుదల చేయనున్నారు. ఈ ఫలితాలను శనివారం ఉదయం 9:15 గంటలకు ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విజయవాడలోని గేట్ వే హెటల్‌లో విడుదల చేయనున్నారు. పాలిటెక్నిక్, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు మే 29వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పాలీసెట్‌ను స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (SBTET) నిర్వహించిన విషయం తెల్సిందే. ఇప్పటికే పాలిసెట్-2022 ఆన్సర్ కీని కూడా ఎస్‌బీటీఈటీ విడుదల చేసింది.

మొదటి పేజీ తరువాయి

# రణరంగంగా మారిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

మారింది.

**అయోమయం**

ఓవైపు ఆవేశంలో ఉన్న యువకులు మరోవైపు వారిని కంట్రోల్ చేసే పరిస్థితి లేకపోవడంతో సికింద్రాబాద్ స్టేషన్ యుద్ధక్షేత్రంగా మారిపోయింది. పార్సిల్ కార్యాలయంలోకి చొరబడిన యువకులు అక్కడ చేతికి అందిన వస్తువునుల బయటకు తీసుకువచ్చారు. రైల్వ పట్టాలపై వేసి తగుల బెట్టారు. ఇందులో ద్విచక్ర వాహనాలతో త్వరగా మండిపోయే స్వభావం ఉన్న వస్తువులు ఉండటంతో క్షణాల్లో స్టేషన్ ఆవరణలో దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఎక్కడ ఏం జరుగుతుందో తెలియిన అయోమయం నెలకొంది. దీంతో రైళ్లలో ఉన్న ప్రయాణిఖులు గందరగోళానికి గురయ్యారు. ప్రయాణం స్టేషన్‌కు వచ్చిన వారు ప్రాణభయంతో పరుగులు తీశారు.

**ఈస్టుకోస్టుకు నిప్పు**

స్టేషన్‌లో దట్టమైన పొగలు అలుముకోవడం, మంటలు వ్యాపించడంతో ఇక ఆందోళనకు అడ్డే లేకుండా పోయింది. అరగంట పాటు స్టేషన్‌లో ఏం జరుగుతుందో తెలియకుండా పోయింది. దీంతో ఆందోళనకారులు మరింతగా రెచ్చిపోయారు. ప్లాట్‌ఫామ్‌పై ఉన్న ఈస్టుకోస్టు ఎక్స్‌ప్రెస్‌కి నిప్పు పెట్టారు. ముఖ్యంగా ఆ రైలులో పార్సిల్ కౌంటర్ తెరిచే ఉంటంతో మంటలు త్వరగా వ్యాపించాయి. క్షణాల్లోనే ఇతర బోగీలకు చేరుకున్నాయి. దీంతో సికింద్రాబాద్ స్టేషన్ అంతా నల్లని దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఈ ఘటనలో ఈస్ట్‌కోస్టుతో పాటు అజంతా, ఒక ఎంఎంటీఎస్ రైలు బోగీలు మంటల్లో కాలిపోయాయి.

**అప్రమత్తం**

ఒక్కసారిగా చెలరేగిన ఆందోళనతో ఇటు రైల్వే అధికారులు, అటు రైల్వే పోలీసులు అప్రమత్తమయ్యారు. సికింద్రాబాద్ స్టేషన్‌కు వచ్చే రైళ్లను ఎక్కడిక్కడే నిలిపేశారు. స్టేషన్‌లో ఉన్న ప్రయాణికులు ఇతరులను బయటకు పంపించారు. రాష్ట్ర పోలీసులు బలగాలను అక్కడికి రప్పించారు. అయితే అప్పటికే స్టేషన్‌లో భీతావహ వాతావరణ పరిస్థితి నెలకొంది. లాఠీఛార్జ్ చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చే పరిస్థితులు కూడా కనిపించకపోవడంతో ఆందోళన కారులకు పోలీసులు ?నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే భారీ ఎత్తున నష్టం వాటిల్లింది.

**ఫర్నీచర్ ధ్వంసం**

ఒకటి నుంచి మూడో నంబరు వరకు ఫ్లాట్‌ఫార్మ్స్‌పై భారీగా ఆస్తి నష్టం జరిగింది. స్టేషన్‌పై ఉన్న కేఫ్‌టేరియాలో కూడా ధ్వంసం అయ్యాయి. లైట్లు, సీసీ కెమెరాలు, చెత్త కుండీలు ఇలా ప్లాట్‌ఫారమ్‌పై కనిపించిన వస్తువులు ధ్వంసం అయ్యాయి. మరోవైపు స్టేషన్ బయట కూడా గందరగోళ పరిస్థితి నెలకొంది. ఆందోళనలకు బయపడిన ప్రయాణికులు కొందరు తమ వస్తువులను స్టేషన్ ఆవరణలోనే వదిలేసి బయటకు పరుగులు తీశారు. మరికొందరు తమ వాళ్లు తప్పిపోయారంటూ ఆందోళన చెందారు. చివరకు ఉదయం 10:30 గంటల సమయంలో పరిస్థితి అదుపులోకి వస్తోంది. అయితే ఈ ఘటనతో తమకు సంబంధం లేదని ఎన్‌ఎస్‌యూఐ ప్రటకించింది.

**టియర్‌గ్యాస్‌జి**

పదిన్నర తర్వాత పోలీసుల బలగాలు భారీగా చేరుకున్నాయి. దీంతో పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు టియర్ గ్యాస్‌ను ప్రయోగించారు. మరోవైపు స్టేషన్‌కు చేరుకున్న ఫైర్ ఫైటర్లు మంటలను అదుపు చేసే పనిలో ఉన్నారు. ఈ ఘటనలో గాయపడిన వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ఈ ఆందోళనలో ఇద్దరు మరణించినట్టు వార్తలు వస్తున్నాయ్.

**విశాఖపట్నం, విజయవాడ సహా ఇతర రైల్వేస్టేషన్లలో హైఅలర్ట్..**

అగ్నిపథ్‌ను నిరసిస్తూ యువకులు ఆందోళనతో సికింద్రాబాద్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని పలు రైల్వేస్టేషన్లలో హైఅలెర్ట్ ప్రకటించారు. ప్రధానమైన స్టేషన్లలో రైల్వే పోలీసులు భద్రత పెంచారు. రైల్వే పరిధిలోని ఆర్పీఎఫ్, జీఆర్పీ నుంచి అదనపు బలగాలను రప్పించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే పలు మార్గాలను పోలీసులు మూసివేశారు. ముందు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకున్నారు.

కాచిగూడ, విజయవాడ, వరంగల్, తిరుపతి, కడప, విశాఖపట్నం తదితర రైల్వేస్టేషన్లలో భద్రత పెంచారు. గుంటూరు, నరసరావుపేట, బాపట్ల రైల్వేస్టేషన్లలోనూ అదనపు బలగాలను ఏర్పాటు చేశారు. అక్కడి పరిస్థితిని పోలీసు ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఎవరూ గుమిగూడకుండా చర్యలు చేపట్టారు. ముందుజాగ్రత్తగా స్టేషన్ల వద్ద పోలీసులు మోహరించారు. తిరుపతి రైల్వేస్టేషన్ వద్ద రెండు ప్రవేశద్వారాలను మూసివేశారు.

# అన్ని రకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలి




విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : వర్షాకాలం ప్రారంభం అయినందున అన్ని రకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని జాయింట్ కలెక్టర్ కే ఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖ, సూక్ష్మ సేద్యం, పశు సంవర్దక శాఖ అధికారులతో జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయిలో ధాన్యం సేకరణ పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విత్తనాలు కొరత లేకుండా తగిన స్థాయిలో రైతులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కాపులుప్పాడ గ్రామంలో పోతువాని చెరువులో రొయ్యల చెరువుల వ్యర్థాలు కలిసి నీరు కలుషితం అవుతున్నందున తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సూక్ష్మ బిందు సేద్యం కొరకు రైతుల నుంచి అభ్యర్థనలు అధికంగా ఉన్నాయని ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే మంజూరు చేస్తామని అన్నారు. గాజువాకలో అధునాతన వ్యవసాయ పద్ధతులపై క్యాంపెయిన్ నిర్వహించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. భీమిలిలో వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా సరఫరా చేసిన ట్రాక్టర్ల కొరకు డిమాండ్ అధికంగా యున్నదని వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తెలుపగా ప్రభుత్వానికి తెలియజేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి వి ఏ ప్రసాద్ రాజు, డి.సి.ఎమ్.ఎస్.ఛైర్పర్సన్ పి. చినతల్లి, వ్యవసాయ శాఖ అధికారి కే .అప్పలస్వామి , మత్స్యశాఖ అధికారిని వై శ్రీదేవి, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ రామస్వామి, ఉద్యానవన శాఖ అధికారిని కే. శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరైనా అలా చేస్తే.. తగిన సమాధానం చెబుతాం

జరిగాయి. భారత్‌లో రక్తపాతం సృష్టించాలనే విధానంతో శాంతికి విఘాతం కలిగించేందుకు పాక్ ప్రయత్నిస్తోంది' అని రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. అయితే, ఇటువంటి చర్యలకు తమ సాయుధ దళాలు దీటుగా సమాధానం ఇస్తాయని హెచ్చరించారు. భద్రతా దళాల పనితీరును ప్రశంసిస్తూ.. వారి అవిశ్రాంత సేవల వల్లే ఇటీవల జమ్మూ- కశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని తెలిపారు. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్న సైనిక శక్తిపై దేశం అపారమైన విశ్వాసం కలిగి ఉందన్నారు. సరిహద్దుల వెంబడి భద్రతా పరిస్థితిని సమీక్షించారు. చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ పాండే, జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ నార్తర్న్ కమాండ్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, 15వ కోర్ లెఫ్టినెంట్ జనరల్ ఏఎస్ ఔజ్లా, జీవోసీ 19 పదాతిదళ విభాగం మేజర్ జనరల్ అజయ్ చంద్‌పురియా తదితరులు ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా సాయుధ దళాల కార్యాచరణ సంసిద్ధత గురించి వారు మంత్రికి వివరించినట్లు ఓ అధికారిక ప్రతినిధి తెలిపారు.

# దేవస్థానం అభివృద్ధి లో కీలక పాత్ర వహించాలి

## - శ్రీ శ్రీ శ్రీ జగన్నాధ స్వామి పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీ కృష్ణ శ్రీనివాస్



మద్దిలపాలెం (విజయభాను న్యూస్): గ్రేటర్ విశాఖ 21వ వార్డ్ పరిధిలో గల చిన వాల్తేర్ లో శ్రీ శ్రీ శ్రీ జగన్నాధ స్వామి ఆలయ నూతన ట్రస్ట్ బోర్డ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొని, నూతన పాలక వర్గ ఛైర్మన్ వారధి రాజేష్ తో పాటు సభ్యులను శాలువా వేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వంశీ కృష్ణ యాదవ్ మాట్లాడతూ దేవునికి సేవ చేసే అవకాశం చాలా కొద్ది మంది కి మాత్రమే వస్తుందని , ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆలయ అభివృద్ధికీ కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలిపారు. కులమత భేదం, వర్గ, వర్ణ విభేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తున్న విషయాన్నీ గుర్తుచేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ గుంటు బోయిన హరి, కొయ్య సంపత్, చెన్నా వరలక్ష్మి, కోరాడ రాజేశ్వరి తో వార్డ్ అధ్యక్షుడు రవి కుమార్, గ్రామ పెద్ద గొలగాని అప్పారావు ,అధిక సంఖ్యలో వైసీపీ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్‌లో మిగిలిన 8వేలకుపైగా

# పోస్టులు సత్వరమే భర్తీ

ఏడాదిలో 39,654 పోస్టులను భర్తీచేశాము.

- వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.26లక్షలమందికి పర్మినెంట్ ఉద్యోగాలు ఇచ్చాము. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంద్వారా మరో 50వేలమందిని ప్రభుత్వంలోకి తీసుకున్నాము. ఇలా పలు శాఖల్లో పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన జరిగింది. జాబ్ క్యాలెండర్‌లో నిర్దేశించుకున్న పోస్టుల్లో ఇంకా భర్తీ కాకుండా మిగిలిన పోస్టుల రిక్రూట్‌మెంట్‌పై కార్యాచరణ రూపొందించుకోవాలని అధికారులను సీఎం జగన్ సూచించారు. వైద్య ఆరోగ్యశాఖలో మిగిలిన పోస్టులను ఈ నెలాఖరులోగా, ఉన్నత విద్యాశాఖలో అసిసోయేట్ ప్రొఫెసర్ పోస్టులను సెప్టెంబరులోగా, ఏపీపీఎస్సీలో పోస్టులను మార్చిలోగా భర్తీచేయాలని సీఎం జగన్.. అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న సమయంలోగా ఈ పోస్టులను భర్తీచేసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా, వైద్యంపై చాలా డబ్బు వెచ్చించి ఆస్పత్రులు, విద్యాలయాలు కడుతున్నామని సీఎం జగన్ స్పష్టం చేశారు. ఇక్కడ ఖాళీలు భర్తీచేయకపోవడం సరికాదు. భర్తీ చేయకపోతే వాటి ప్రయోజనాలు ప్రజలకు అందవు అని సీఎం జగన్ తెలిపారు.

ఉన్నతవిద్యలో టీచింగ్ పోస్టుల భర్తీలో పారదర్శకత, సమర్థతకు పెద్ద పీటవేసేలా నిర్ణయాలు ఉండాలని సీఎం జగన్ స్పష్టం చేశారు. రెగ్యులర్ పోస్టులు అయినా, కాంట్రాక్టు పోస్టులు అయినా పారదర్శకంగా నియమకాలు జరగాలి. దీనికోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

**పోలీస్ రిక్రూట్‌మెంట్‌పై యాక్షన్ ప్లాన్..**

పోలీసు ఉద్యోగాల భర్తీపైన కూడా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. పోలీసు విభాగం, ఆర్థికశాఖ అధికారులు కూర్చొని వీలైనంత త్వరగా యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని తెలిపారు. వచ్చే నెల మొదటివారంలో సీఎంకు నివేదించాలన్న చెప్పారు. కార్యాచరణ ప్రకారం క్రమం తప్పకుండా పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి డీజీపీ కే వీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఏ ఆర్ అనురాధ, జలవనరులశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి ఎం ఎం నాయక్, కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ కె హేమచంద్రారెడ్డి, హెూంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్ కుమార్ గుప్త, జీఏడీ కార్యదర్శి (సర్వీసులు మరియు హెచ్‌ఆర్‌ఎం) హెచ్ అరుణ్ కుమార్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

తెలిసిందే. వాస్తవానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 15 జిల్లాల్లో ఉర్దూ రెండో అధికార భాషగా కొనసాగింది. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఉర్దూకు రెండో అధికార భాషగా చట్టబద్ధత కల్పించింది. గత టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లూ దీన్ని పూర్తిగా విస్మరించింది. మైనార్టీలు, ఉర్దూ ప్రేమికుల ఆవేదనను గుర్తించిన సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో రెండో అధికార భాషగా ఉర్దూకు స్థానం కల్పించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అధికార కార్యకలాపాలు, ఉత్తర, ప్రత్యుత్తరాలను తెలుగుతో పాటు ఉర్దూలోనూ సాగించేలా సమాన హెూదా కల్పించినట్లైంది.

# జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో ఈడీ సోదాలు

తాడిపత్రి: అనంతపురం జిల్లా తాడిపత్రిలో తెదేపా మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు చేపట్టింది. ఆయనతో పాటు క్లాస్-1 కాంట్రాక్టర్ చవ్వ గోపాల్‌రెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో ఆయన కుటుంబసభ్యులకు సంబంధించిన ఆస్తి పత్రాలను పరిశీలిస్తున్నారు. మొత్తం 20 మంది ఈడీ సిబ్బంది ఈ సోదాల్లో పాల్గొన్నారు. తాడిపత్రిలో భారీ బందోబస్తు నడుమ ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఈడీ అధికారుల తనిఖీ సమయంలో జేసీ ప్రభాకర్‌రెడ్డి సోదరుడు, మాజీ ఎంపీ దివాకర్‌రెడ్డి కూడా అక్కడే ఉన్నట్లు సమాచారం.

# సమస్యల పరిష్కారానికి కృషి

## - జిల్లా ఇంఛార్జి మంత్రి విడుదల రజని



విశాఖపట్నం (విజయభాను న్యూస్): తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి విడుదల రజని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఇన్చార్జి మంత్రి రజిని ని నగరంలోని స్థానిక హోటల్ లో ఆంధ్ర ప్రదేశ్ శిష్టకరణం కార్పొరేషన్ చైర్పర్సన్ అనూష పట్నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శిష్ట కర్ణ సమస్యలు, విశాఖ ఆరోగ్య వైద్య మౌలిక సదుపాయాల సమస్యల గూర్చి మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. దీని పై మంత్రి రజిని స్పందిస్తూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజా నాయకుడు, ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సమర్థ వంతమైన నాయకత్వం లో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు దూసుకు వెళ్తుందని తెలిపారు. తన దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# తహశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన ఏపిటిఎఫ్ ఉపాధ్యాయులు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయుల యొక్క అపరిష్కృత సమస్యలను సాధించుకోవడం కోసం ఎపిటిఎఫ్ తలపెట్టిన 100రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని తాలూకా కేంద్రాల్లో ధర్నాలు చేసి ఎమ్మార్వో కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భీమిలి ఎమ్మార్వో కార్యాలయం దగ్గర భీమునిపట్నం అర్బన్,భీమునిపట్నం రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాల నుండి అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత ఫెన్షన్ ను పునరుద్ధరించాలనీ,3,4,5 తరగతులును ఉన్నత పాఠశాలను విలీనం చేసే ప్రక్రియను నిలిపి వేయాలని, ప్రభుత్వ పంచాయతీరాజ్, మున్సిపల్, గురుకుల పాఠశాలలో తెలుగు, ఆంగ్లమాధ్యమాలను కొనసాగించాలనీ,11వ పిఆర్ సిలో ఫిట్మెంటును 27% తగ్గకుండా మంజూరుచేయాలని,ఖాళీగా ఉన్న ఉపాధ్యా యులు పోస్టులు భర్తీచేయాలని, కరోనాతో మృతిచెందిన ఉపాధ్యాయులు కుటుంబంనకు కారుణ్య నియామకాలు ఇవ్వాలనే తదితరఅంశాలపై ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షులు కొటాన శ్రీనివాసరావు , స్టేట్ కౌన్సిల్ సభ్యులు జి.మురళీకృష్ణ ,సూర్యనారాయణ , విశాఖ జిల్లా అర్బన్ కార్యదర్శిలు పి.శ్రీనివాస రావు, అక్కు నాయుడు, విశాఖ జిల్లా అర్బన్ ఉపాధ్యక్షులు వి.నాగభూషణ రావు, ఎపిటిఎఫ్ భీమిలి అర్బన్ శాఖ ప్రధాన కార్యదర్శి సిహెచ్.మోహన్ కృష్ణ భీమిలి రూరల్ అధ్యక్షుడు దాలయ్య బాబు, పద్మనాభం అధ్యక్షులు సన్యాసినాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షులు కొటాన శ్రీనివాసరావు స్టేట్ కౌన్సిల్ సభ్యులు జీ.మురళీ కృష్ణ, సూర్య నారాయణ విశాఖ జిల్లా అర్బన్ కార్యదర్శిలు పి.శ్రీనివాస రావు , అక్కు నాయుడు విశాఖ జిల్లా అర్బన్ ఉపాధ్యక్షులు వి.నాగభూషణ రావు , ఎ పి టి ఎఫ్ భీమిలి అర్బన్ శాఖ ప్రధాన కార్యదర్శి సి హెచ్.మోహన్ కృష్ణ భీమిలి రూరల్ అధ్యక్షుడు దాలయ్య బాబు , అర్బన్ ఉపాధ్యక్షుడు. వి. నాగభూషన్ రావు, పద్మనాభం అధ్యక్షులు సన్యాసినాయుడు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి ఫాబ్ ఆర్థిక సహాయం



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : పదవ తరగతిలో 546 మార్కులు సాధించిన చిరంజీవి సౌమ్యశ్రీ కి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) తరపున ఇంటర్మీడియేట్ కాలేజ్ ఫీజు కొరకు పదివేల రూపాయలు ధన సహాయం చేశారు.

ఈమె తండ్రి ఎన్నింటి వాసు గత సంవత్సరం కోవిడ్ మహమ్మారి బారిన పడి మరణించడంతో పదవ తరగతి వరకు సన్ స్కూల్ యాజమాన్యం ఎటు వంటి ఫీజులు లేకుండా ఆదుకున్నారు.

పదవ తరగతిలో చక్కని మార్కులతో ఉత్తీర్ణత సాధించిన చిరంజీవి సౌమ్య శ్రీ కి ఇంటర్మీడియట్ చదవ డానికి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి తరపున రెండు సంవత్సరాలు కూడా పదివేల రూపాయల చొప్పున ఇవ్వడానికి నిర్ణయిం చామని ఫాబ్ ప్రతినిధులు తెలియజేశారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి





అల్లూరిజిల్లా, పాడేరు (విజయభాను న్యూస్): పాడేరు మండలం మినుములూరు సచివాలయం పరిధిలోని వనుగుపల్లి పంచాయితీలో చీడికూడా, జామిగూడా తామరాపల్లి గ్రామాలలో పర్యటించి, 83 గడపలలో ప్రజలను సందర్శించి, ఆయా గడపలలో ప్రభుత్వము ద్వారా అందిన లబ్ధిని ప్రజలకు తెలియజేశారు. ప్రజలకు ప్రభుత్వము ద్వారా అందిన మొత్తముతో ప్రజలు గొర్రెలు, మేకలు, ఆవులు కోనుక్కోవటం, రైతు భరోసా డబ్బుతో దుక్కులుచేసుకోవటం, కొనుక్కున్న మేకలు, గొర్రెలతో ఫొటోలను కూడా తీసుకొని భద్ర పరుచుకున్నారు.ఈ కార్యక్రమంలో వనుగుపల్లి సర్పంచ్ మువ్వల మీనా, పార్టీ సీనియర్ నాయకులు కన్నా పాత్రుడు, సూరిబాబు బొనంగి రమణ తదితరులు పాల్గొన్నారు.

# వృధాగా చేతి బోరు?



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయ (విజయభాను న్యూస్) : మండలం లోని గన్నెల పంచాయితీ కేంద్రంలో ఎటు కాని ప్రదేశంలో రహదారి డ్రైనేజీ లో చేతి బోర్ వేయటంతో ప్రజలూ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ప్రజలకు దాహార్తి తీర్చే విధంగా ప్రభుత్వం సొమ్మును వినియోగించకుండా వృధాగా కొంతమంది సువర్ధ గంగా రహదారికి డ్రైనేజీ లో వర్షకాలంలో డ్రైనేజీ మురుగు కాలువ వంటి గండి కొట్టుకు పోయే వరద నీరు వాటిపై భూగర్భ జలానికి ఇంకే ప్రదేశంలో చేతి బోర్ వేయడం సరికాదని గ్రామస్తులు మహిళలు వాపో తున్నారు. ఎండాకాలంలో మంచినీళ్లు అందక బస్తాలు పడుతున్న ప్రభుత్వం మంజూరు చేసి నటువంటి త్రాగునీరు బోరును వేయించ వలసిన టువంటి స్థలములో వెయ్యక వృధాగా ఇటు కాని ప్రదేశంలో వెయ్యటం సరికాదని ఆవేదన వ్యక్తపరిచారు.

# యువతలో క్రమశిక్షణ, మంచి నడవడిక పెంపొందించాలి

## బిసిడిఇ చైర్మన్ నేదురమల్లి రామ్‌కుమార్ రెడ్డి



విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న రామ్ కుమార్ రెడ్డి

ఏయూ (విజయభాను న్యూస్) : రాష్ట్ర యువతలో విద్యతో పాటు క్రమ శిక్షణ, మంచి నడవడిక పెంపొందించే దిశగా పనిచేస్తామని బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్(బిసిడిఇ) చైర్మన్ నేదురమల్లి రామ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. యువతకు మంచి భవిష్యత్‌ను అందించడం ప్రధాన లక్ష్యమన్నారు. ప్రభుత్వ సంక్షేమం, విధానాలపై ప్రజల నుంచి ఎప్పటికప్పుడు అభిప్రాయాలు స్వీకరించి నివేదికను అందిస్తామన్నారు. సమాజంతో అనుసంధానం చేస్తూ యువతను పనిచేసే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు అందించిన వివరాలు, నివేదిక ఆధారంగా అవసరమైతే ప్రభుత్వ విధానాల రూపకల్పనలో సైతం మార్పులు తీసుకురావడం జరుగు తుందన్నారు. ప్రజల మేలుకోరుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. వీటిని ప్రజలకు చేరువ చేయడం గ్రామ సచివాలయాలతో సాధ్యపడిందన్నారు. వీటి అమలును, ఉపయోగితను పర్యవేక్షించడానికి, అవసరమైన అభిప్రాయ సేకరణను విద్యార్థులు చేపడతారన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా వీరు పనిచేస్తారన్నారు. విశ్వవిద్యాలయాల సహకారంతో మంచి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు.

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం వలన విద్యా ర్థుల్లో జీవన నైపుణ్యాలు, నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం మెరుగవు తాయన్నారు. ఏయూ బిసిడిసి సమన్వయకర్త ఆచార్య ఎన్.ఏ.డి పాల్ మాట్లాడుతూ సమాజసేవను విద్యలో భాగం చేయడం జరుగు తుందన్నారు. సమాజంతో అనుసంధానంగా యువత గ్రామాలలో పని చేయాలన్నారు. సంస్థ సిఇఓ ఆచార్య ఎం.ఎల్.ఎస్ దేవ్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## నేడు లోతేరు లో మెగా వైద్య శిబిరం

అరకులోయ (విజయభానున్యూస్) : మండలంలోని లోతేరు పంచాయితీ కేంద్రంలో నేడు నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరంలో విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రి నుంచి అన్ని విభాగాల వైద్యులు అనేక రకాల జబ్బులకు వైద్యం అందించడానికి వస్తున్న నేపథ్యంలో వైద్య శిబిరాన్ని గిరిజనులు వినియోగం చేసుకోవాలని పాడేరు ప్రాజెక్టు అధికారి గోపాలకృష్ణ తెలిపారు.

# కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయాలని వినతి




గాజువాక (విజయభాను న్యూస్ ): కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు పూర్తి చేయాలనీ కోరుతూ ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజనికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. నగరానికి విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి జిల్లా వైకాపా ఇంచార్జ్ విడదల రజనిని శుక్రవారం 87వ వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. 77, 86, 87, 88 వార్డ్ లకు సంబందించిన 87 వ వార్డ్ వడ్లపూడి దరి కణితి ఆరోగ్య కేంద్రం పూర్తిగా శిథిలావస్థకు చేరింది దానిని పూర్తిగా తీసేవేసి కొత్త హాస్పిటల్ భవనం నిర్మించుటకు పనులు గత 3 సంవత్సరాలు నుంచి ప్రారంభించారు. పనులు నత్త నడకగా సాగుతున్నాయి. హాస్పిటల్ లేక 77,86,87, 88 వార్డ్ ప్రజలు, రోగులు, వైద్య సిబ్బంది చాలా ఇక్కట్లు పడుతున్నారు. ఈ సమస్య పై సంబందించిన అధికారులుతో కాంట్రాక్టు లు తో మాట్లాడి పనులు పూర్తి అయ్యేటట్టులు చూడాలని వార్డ్ ప్రజలకు మేలు చేయాలనీ కోరుకుంటూ మంత్రి కు వినతిపత్రం అందజేయడం జరిగినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో 87 వ వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, ప్రగడ శ్రీను వాసు బొండా గోవిందరాజులు.ఎస్ పాపారావు ఎస్ ఈశ్వర్ రావు. అప్పాడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వనాధ్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి (విజయభాను న్యూస్) : 80 వ వార్డు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బుద్ధ విశ్వనాథ్ 32 వ జన్మదిన వేడుకలు మాజీ శాసన మండలి సభ్యులు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆలయము నందు శుక్రవారం విశ్వనాథ్ కు కండువాలు వేసి నాగ జగదీష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ విశ్వనాధ్ జన్మత వికలాంగుడు అయినప్పటికీ పార్టీ కార్యక్రమాలు ఎక్కడ ఎంత దూరం ఉన్నా నడుచుకుంటూ వచ్చి పాల్గొని పూర్తి అయ్యే వరకు కూడా ఉన్న వ్యక్తిని పార్టీ పట్ల విధేయత విశ్వనీయత నిబద్ధత కలిగిన కార్యకర్తగా అందరిలో మంచి పేరున్న యువ నాయకుడిగా గుర్తింపు పొందారని నాగ జగదీష్ అన్నారు.

శుభాకాంక్షలు తెలియజేసిన వాళ్ళు పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి సురే సతీష్ టి ఎన్ టి యు సి పార్ల మెంట్ ఉపాధ్యక్షులు దొడ్డి జగదీశ్వరరావు కార్యనిర్వాహక కార్య దర్శి బుద్ధ భువనేశ్వర్రావు వార్డు ప్రతినిధులు పెంటకోట శివరాం కాండ్రేగుల రాజు వానపల్లి కోటేశ్వరరావు సాలాపు నాయుడు విల్లూరి మాధవరావు విల్లూరు సత్తిబాబు బుద్ధ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## భగభగలు !

ఏప్రిల్ ఎండలు మెండు..మే మేడల వాడ, జూన్ చుక్కల రాత్రి అన్నది పాట. భూతాపం కారణంగా ఏటికేడు పరిస్థితులు మారిపోతున్నాయి. జూన్ లోనూ ఎండలు దంచికొడుతున్నాయి. భానుడు భగభగ మండిపోతున్నాడు. ప్రతి యేటా ఉష్ణోగ్రతలు అంతకంతకూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. నింద సూర్యుడిపై వేస్తాం కానీ సూర్యగోళం మండకపోతే ప్రాణికోటి మనుగడ సాధ్యం కాదు కదా! సౌర కిరణాలు నేరుగా భూమిని తాకకుండా రక్షణ తెరగా ఉన్న ఓజోన్ పొరకు కర్బన ఉద్గారాల కత్తులతో తూట్లు పొడుస్తుండటమే ఉష్ణోగ్రతలు ఇంతలా పెరిగిపోవడానికి అసలు కారణం. మనుషుల చర్యలే భూతాపానికి ప్రధాన కారణమని పర్యావరణ నిపుణులు తేల్చి చెప్పారు. పారిశ్రామిక విప్లవంతో అందరికంటే ముందుగా, అందరికంటే ఎక్కువగా విశ్వంలోకి కర్బన ఉద్గారాలను వెదజల్లుతున్నది అమెరికా, బ్రిటన్ వంటి సంపన్న దేశాలే. పెట్టుబడిదారుల లాభాల కోసం సమస్త పర్యావరణాన్ని పణంగా పెట్టిన సంపన్న రాజ్యాలు.. ఆ పాపాన్ని ప్రపంచమంతా పంచుకోవాలంటూ వాటి బాధ్యతను పేద దేశాలపైనా, వర్ధమాన దేశాలపైనా రుద్దేందుకు తెగబడుతున్నాయి. అమెరికా గత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకంగా పర్యావరణ ఒడంబడికకు చరమ గీతమే పాడేశారు. భూగోళం సెగలు కక్కుతుండటానికీ, ప్రపంచ ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడిపోవడానికీ పాశ్చాత్య దేశాలు, అవి కొమ్ముకాస్తున్న పెట్టుబడిదారులే ప్రధానకారణం. మన దేశంలో అదానీ గ్రూపు వంటి కార్పొరేట్ కంపెనీలు పర్యావరణ చట్టాలను సైతం తుంగలో తొక్కి ప్రకృతి హననానికి ఎంతగా తెగబడుతున్నాయో చూస్తున్నాం. కేంద్రంలో మోడీ సర్కార్ వచ్చాక ఇలాంటి కార్పొరేట్ శక్తుల ఆగడాలకు హద్దే లేకుండా పోతోంది. వీటి లాభాలకు అడవులు ఆవిరైపోతున్నాయి. భూమి తల్లి భగభగ మండిపోతుండటానికి పాలకుల ఈ వినాశకర విధానాలే కారణం. 'మా భవిష్యత్‌ను దోచుకోవడానికి మీకు ఎన్ని గుండెలు' అంటూ భావితరం ప్రతినిధిగా పర్యావరణ కార్యకర్త గ్రెటా థంబర్గ్ మొన్నటి ఏడు ఐరాస పర్యావరణ వేదికపై నిగ్గదీసి ప్రశ్నిస్తే ప్రపంచం నివ్వెరపోయింది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేనంత గరిష్టంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వారం రోజులుగా రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ వంటి నగరాల్లో ప్రజలు బయటకు అడుగుపెట్టాలంటేనే బెంబేలెత్తిపోతు న్నారంటే అతిశయోక్తి కాదు. విజయవాడ, అమరావతి, ప్రాంతాల్లో శుక్రవారం నాడు గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు గానూ, నంద్యాల, కాకినాడ, నెల్లూరు, జంగమహేశ్వరపురం, కావలి, మచిలీపట్నం, ఒంగోలు ప్రాంతాల్లో 40 నుంచి 43 డిగ్రీలు గానూ నమోదయ్యాయి. రానున్న రోజుల్లో మరో రెండు, మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరిగే ప్రమాదముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రంలో దాదాపు 186 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయన్నది వాతావరణ శాఖ అంచనా. భూతాపమే ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణమైనా ప్రత్యేకించి నగరాల్లో వడగాలులు తీవ్రమవుతుండటానికి నగరజీవి స్వయంకృతాపరాధమే కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. స్థిరాస్తి వ్యాపారాల కోసం వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చేయడం, జల వనరుల ప్రాంతాలు ఆక్రమణకు గురై కుంచించుకుపోవడం, సహజ అడవుల స్థానంలో కాంక్రీటు కీకారణ్యాలు విస్తరించడం భూతాపానికి కారణమని వారు హెచ్చరిస్తున్నారు.ఉష్ణోగ్రతలు పెరిగిపోవడం, వడగాడ్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. భానుడి ప్రకోపానికి కష్టజీవులు సమిధలౌతున్నారు. ప్రత్యేకించి గ్రామీణ ఉపాధి హామీ కార్మికులపైనా, భవన నిర్మాణ రంగ కార్మికులపైనా ఉష్ణోగ్రతల పెరుగుదల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. రెక్కాడితే కానీ డొక్కాడని పేదల బతుకు వేడిగాలుల తీవ్రతతో ముందు నుయ్యి..వెనుక గొయ్యిలా మారింది. కోవిడ్ విపత్తు సమయంలో నిర్దయగా వ్యవహరించిన కేంద్ర ప్రభుత్వం వడగాడ్పుల వేళ కూడా పేదల పట్ల కఠినంగా వ్యవహరిస్తోంది. వేడిగాలులతో జర జాగ్రత్త అంటూ ఒకవైపు ఆరోగ్య సూచనలు చేస్తూనే మరోవైపు గ్రామీణ ఉపాధి కార్మికులతో రెండు పూటలా పని చేయాల్సిందే అంటూ ఆదేశాలివ్వడం కష్టజీవుల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. కార్మికుల పట్ల కేంద్రం ఈ వినాశకర విధానాలను విడనాడాలి. ఒక పూటే పని చేసేందుకు అనుమతించాలి. అలాగే పిల్లలు, బాలింతలు, గర్భిణుల బాగోగులను చూసే అంగన్‌వాడీ కేంద్రాల్లో పని గంటలను మధ్యాహ్నం వరకే పరిమితం చేసి ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి వారికి రక్షణ కల్పించాలి. ఎండల వల్ల ఉపాధి కోల్పోతున్న పేదలకు భృతి, రేషన్ అందజేయాలి.

# చిరస్మరణీయులు పద్మశ్రీ సురభి బాబ్జి

## సురభి బాబ్జి పేరుతో ఒక ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రంగసాయి నాటక సంఘం వారి ఆధ్వ ర్యంలో విశాఖ పబ్లిక్ లైబ్రరీలో దివంగతులైన పద్మశ్రీ సురభి బాబ్జీ సంతాప సభ జరిగింది. ఈ కార్య క్రమంలో నగరానికి చెందిన పలువురు కళారంగ ప్రము ఖులు పాల్గొ న్నారు. ముందుగా వారి చిత్ర పటా నికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించి మౌనం పాటించారు. రంగసాయి నాటక సంఘం వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి మాట్లాడుతూ సురభి కళాకారులతో ముఖ్యంగా సురభి బాబ్జీ గారితో వారికి ఉన్నటువంటి అనుబంధాన్ని తెలిపారు.

ఉభయ తెలుగు రాష్ట్రాలు ఒక గొప్ప కళాకారుని కోల్పోవడం జరిగిందని అన్నారు సురభి సంస్థను ముందు తరం వారు 136 సంవత్సరాల క్రితం స్థాపిస్తే భారతదేశం అంతటా వేలాది పౌరాణిక నాటక ప్రదర్శనలు ఇచ్చి నాటకరంగ వైభవానికి తన జీవితాన్ని అర్పించిన ఘనత ఒక్క పద్మశ్రీ సురభి బాబ్జీకే దక్కుతుంది అని. అందుకే సురభి బాబ్జీ చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి ఉభయ రాష్ట్రాల వారు, సురభి కుటుంబాలు వారు నిరంతరం బాబ్జి ని జ్ఞాపకం చేసుకునే విధంగా ఈ ట్రస్ట్ ఉంటుందని బాదంగీర్ సాయి తెలియజేశారు.

సీనియర్ జర్నలిస్ట్ ఎన్ఎన్ఆర్, డాక్టర్ సూరపనేని విజయ్ కుమార్, కె. గోపాలరెడ్డి, పొన్నాడ మోహన్ రావు, ఆధ్యాత్మికవేత్త, ఎం.వి. రాజశేఖర్, బత్తిన విక్రమ్ గౌడ్, నవరస మూర్తి, బొడ్డేటి జగత్ రావు, యాక్మీ ప్రతాప్, ధనుంజయ్, సరికొండ రవీంద్రనాథ్ శివజ్యోతి, సంధ్యా ప్రియ దర్శిని, సన్మూర్తి. స్నేహాంజలి మూర్తి, త్యాగ రాజ్, సాయి సేనాపతి, జమ్మా చినబాబు, సురభి వనారస లావణ్యా రావు, సురభి వనారస ఆనందకిశోర్, నీరజ తదితరులు పాల్గొని ప్రసంగించి వారి నాటక రంగ సేవలను కొనియాడారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## జాయింట్ కలెక్టర్ కె. ఎస్.విశ్వనాథన్



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ఈ నెల 21 వ తేదీన రామకృష్ణా బీచ్ లో నిర్వహించు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయ వంతం చేయాలి జాయింట్ కలెక్టర్ కె. ఎస్.విశ్వనాథన్ కోరారు. శుక్రవారం కలక్టరేట్ సమావేశ మందిరంలోవిశాఖ పోర్ట్ ట్రస్ట్ మరియు ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 21 జూన్ 2022 , ఉదయం 6 గంటల నుండి జరగబోవు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ మరియు ప్రముఖ యోగా సంస్థలతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

దీనిలో భాగంగా ప్రస్తుత పరిస్థితుల రీత్యా దైనందిన జీవితంలో యోగా కి ఉన్న ప్రాముఖ్యత గురించి తెలుపుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీచ్ రోడ్లో యోగా సాధన కార్యక్రమం ఆయుష్ విభాగం, విశాఖపట్నం మరియు విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యోగ డే ని విజయవంతం చేయాలని కోరారు.

2015 లో ప్రారంభమైన అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా ఈ ఏడాది యోగా థీమ్ ను బీమానవత్వం కోసం యోగాగా ప్రధాని నరేంద్ర మోడీ గారు సూచించారని జాయింట్ కలెక్టర్ వివరించారు.అన్ని యోగ సంస్థలు మరియు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున యోగ ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్

వై శేఖర్ అన్నారు.ప్రతి సంవత్సరం, ఈ రోజున యోగా కేంద్రాలు, ఇతర మతపరమైన ప్రదేశాలు, ఆడిటోరియంలు, బీచ్ లలో ప్రజలు గుమిగూడి కలిసి యోగా చేస్తారని తెలిపారు.

ఈ సమావేశంలో పోర్ట్ ట్రస్ట్ సెక్రెటరీ టి వేణుగోపాల్ , పోలీస్ డిపార్ట్మెంట్ ,రెవెన్యూ డిపార్ట్మెంట్ జివిఎంసి డిపార్ట్మెంట్ మరియు అన్ని ప్రభుత్వ సంస్థలు ఆర్ట్ ఆఫ్ లివింగ్ పతంజలి యోగా విశాఖ నేచర్ క్యూర్ హాస్పిటల్ వీఎంఆర్డీఏ యోగా సెంటర్ ,పుష్పాంజలి యోగా సెంటర్ పాల్గొన్నారు.

# కవి సమయం

## మంచి మాట

మంచి మాట మహాత్ముల లక్షణం
మంచిగా మాట్లాడు, ప్రేమతో మాట్లాడు
సహృదయంతో, ఓదార్పునిస్తూ మాట్లాడు
చల్లని వెన్నెలలా
స్వాంతన కలిగించే మందులా
గిలిగింతలు పెట్టి తొలకరి జల్లులా
ప్రేమగా, ఆనందంగా
పరులకు సంతోషానిచ్చే విధంగా
మన పలుకులు వుండాలి
పదునైన ఆయుధంతో
తుట్లు పొడిచేలా వచ్చే మాటలు
వినాశ హేతువు, విధ్వంస కారకం

...కవితా రచన
సి.ప్రతాప్

# పంచాంగం

మాసం : జ్యేష్ఠ ; తిథి : చవితి ఉ.8.00; శ్రవణం ప.1.00; సా.వ.4.48ల 6.19.

శనివారం 18-06-2022

a **మేషం** : పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. విద్యార్థులకు ప్రింటింగ్ రంగాలవారికి సదా వకాశాలు లభిస్తాయి. కాంట్రాక్టర్లకు నూతన టెండర్ల విషయంలో పునరాలోచన అవసరం. బంధువులను కలుసుకుంటారు.

b **వృషభం** : కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులు, ఒత్తిళ్ళు, ఆకర్షణలకు దూరంగా ఉండటం అన్నివిధాలా క్షేమదాయకం. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. దైవ సేవా కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అనుకోకుండా నిరుద్యోగుల యత్నాలు ఒక కొలిక్కి రాగలవు.

c **మిథునం** :బ్యాంకు వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. వీలైనంతవరకు మీ పనులు మీరే చూసుకోవటం ఉత్తమం. ఆదాయాన్ని కన్నా ఖర్చులు అధికంగా ఉంటుంది. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునారాలోచన మంచిది. విద్యార్థినులకు ఒత్తిడి ఆందోళనలు ఎదుర్కొంటారు.

d **కర్కాటకం**:వ్యాపారవేత్తలు ప్రస్తుత పరిస్థితిని కొనసాగ నివ్వడం మంచిది. ప్రముఖులను కలుసుకుంటారు. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. ప్రింటింగ్ రంగాలవారికి సదవకాశాలు లభిస్తాయి. మీ సంతానం మొండివైఖరి మీకెంతో చికాకు కలిగిస్తుంది. హామీలు చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి.

e **సింహం** :విద్యార్థులు తోటి విద్యార్థులతో విందులు, వేడుకలలో పాల్గొంటారు. అవసరానికి సరిపడ ధనం సమకూరుట వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. మీ అవసరాలకు కావలసిన ధనం సమయానికి సర్దుబాటు అవుతుంది. ప్రైవేట్ ఫైనాన్సు సంస్థలో పొదుపు చేయటం మంచిది కాదని గమనించండి.

f **కన్య** : పెద్దల జోక్యంతో అనుకోకుండా ఒక సమస్య సానుకూలమవుతుంది. పంతాలకు పోకుండా బంధువులతో ఆదరంగా మెలగండి. బంధుమిత్రుల కలయికతో ఉత్సాహం చోటుచేసుకుంటుంది. దంపతుల మధ్య మనస్పర్థలు తలెత్తుతాయి. స్త్రీలకు షాపింగ్ విషయాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళకువ అవసరం.

g **తుల** : ఆత్మీయుల నుంచి అందిన ఆహ్వానం మిమ్ములను ఇరకాటానికి గురిచేస్తుంది. విలాసవస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అన్నివిధాలా కలిసివస్తుంది. ప్రయాణాలలో ఇబ్బందులు తలెత్తుతాయి. నిరుద్యోగలకు రాతపరీక్షలు, ఇంటర్వ్యూలు సత్ఫలితాలనిస్తాయి.

h **వృశ్చికం** : పాత మిత్రులను కలిసి వారికి శుభాకాంక్షలు అందజేస్తారు. నూతన పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగస్తులకు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నూతన వస్త్రప్రాప్తి ప్రముఖుల కలయిక ప్రయోజనకరంగా ఉంటుంది. రుణ విముక్తులు కావడంతో మానసికంగా కుదుటపడతారు.

i **ధనుస్సు** :రాజకీయ నాయకులు పార్టీ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. సంఘంలో మీ స్థాయి పెరుగును. పెద్దల ఆరోగ్యం కుదుటపడుతుంది. వ్యాపారరీత్యా దూరప్రయాణాలు చేస్తారు. బంధుమిత్రులకు, ప్రముఖులకు శుభాకాంక్షలు అందజేస్తారు. టెక్నికల్, ఎలక్ట్రానిక్, కంప్యూటర్, రంగాల్లో వారికి ఒత్తిడి తప్పదు.

j **మకరం** :ఆర్థికంగా ఎదగాలనే మీ ఆశయం నిదానంగా ఫలిస్తుంది. కుటుంబీకులతో కలిసి విందులు, వినోదాలు, సమావేశాలు ఉల్లాసంగా కలిగిస్తాయి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తారు. ధనం చేతిలో నిలబడటం కష్టమే.

k **కుంభం** : విద్యార్థులకు హడావుడి, తొందరపాటు తగదు. వస్త్ర, బంగారం, వెండి, లోహ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది. విందు, వేడుకలలో చురుకుగా పాల్గొని అందరిని ఆకర్షిస్తారు. కళ, క్రీడా, సాంకేతిక రంగాలవారికి ప్రోత్సాహకరం. నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం.

L **మీనం** : విందులలో పరిమితి పాటించండి. వాహనం ఇతరులకు ఇచ్చిఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉపాధ్యాయులు పైఅధికారులతో సంభాషించినపుడు మెళకువ అవసరం.



# లక్ష్మీదేవిని పూజిస్తే.. శుక్రగ్రహ దోషాలు తొలగిపోతాయట!

జీవితంలో కొన్ని సమస్యలకు పరిష్కారాలు వేరే కావచ్చు. అయితే మరికొన్ని సమస్యలకు అవసరాలకు డబ్బే ప్రధానం. ధనానికి ఇబ్బందులు, ఆర్థిక సమస్యలు, దారిద్ర్యంతో కష్టాలు అనుభవిస్తుంటే.. ఇక ఆలోచించకుండా శుక్రవారం మహాలక్ష్మీదేవిని పూజించాల్సిందే.

ఆ తల్లి కటాక్షం కావాలంటే అంకితభావంతో కూడిన పూజాభిషేకాలు జరపవలసి వుంటుంది. శుక్రవారం రోజున భక్తిశ్రద్ధలతో సేవించవలసి వుంటుంది.

అందువలన అమ్మవారు ప్రీతి చెందుతుందనీ, ఫలితంగా దారిద్ర్యం తొలగి పోయి సంపదలు ప్రసాదించబడతాయని పురోహితులు అంటున్నారు. అంతేకాదు అమ్మవారిని అర్చించడం వలన శుక్ర గ్రహ సంబంధమైన దోషాలు కూడా తొలగిపోతాయని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి.

అనుకున్న కార్యాలు దిగ్విజయంగా పూర్తికాకపోవడం, అవమానాలు ఎదురుకావడం, అనారోగ్యం వంటివి శుక్రగ్రహ దోషంతో ఏర్పడుతాయి. అందుచేత శుక్రగ్రహ దోషాలను తొలగించుకోవాలంటే..

లక్ష్మీపూజ తప్పనిసరి అని పండితులు అంటున్నారు. అందుచేత శుక్రవారం రోజున ఉపవాస దీక్షను చేపట్టి, అమ్మవారి ఆలయంలో...

ప్రదక్షిణలు చేయడం వలన ... పూజాభిషేకాలు జరపించడం వలన ఆశించిన ఫలితం లభిస్తుందని వారు సూచిస్తున్నారు.



# అగ్నిపథ్ ద్వారా సాయుధ దళాల నియమకాన్ని రద్దు చేయాలి

## - సీపీఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సాయుధ దళాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో పోస్టుల భర్తీ కోసం మోడీ సర్కార్ తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకాన్ని రద్దు చేయాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. దీనివల్ల దేశ జాతీయ ప్రయోజనాలు దెబ్బతింటాయి. నాలుగేళ్ల కాలానికి కాంట్రాక్టు పద్ధతిలో సైనికులను రిక్రూట్ చేయడం వల్ల వృత్తి నైపుణ్యాలతో కూడిన సాయుధ బలగాల సామర్థ్యాన్ని పెంచడం సాధ్యం కాదు. పెన్షన్ డబ్బును ఆదా చేసుకోవడం కోసం ఈ పథకం తేవడమనేది అన్యాయమైనది. దీనివల్ల దేశరక్షణకే ముప్పువాటిల్లుతుంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా 17-23 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులను ఆరు నెలల శిక్షణతో సహా నాలుగు సంవత్సరాల స్వల్పకాలిక సర్వీసుకు నియమించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తున్నాం. దీనివల్ల కాంట్రాక్టు సైనికులు తమ నాలుగేళ్ల సర్వీస్ తర్వాత ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకుండా మిగిలిపోతారు. ఇది చాలా ప్రమాద కరమైన పరిస్థితులకు తావిస్తుంది. గతకొనేళ్ళుగా రిక్రూట్ మెంట్ స్తంభించిపోయింది. ప్రస్తుతం సాయుధ దళాలలో 1.13 లక్షల మందిని రిక్రూట్ చేయాల్సి వున్నా చేయకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. పెన్షన్ డబ్బును ఆదా చేయడం కోసం కాంట్రాక్ట్ పద్ధతిలో రిక్రూట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించాల్సిన విషయం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఆచరణలో ఉన్న ప్రాంతీయ కోటాను తొలగించాలని కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం చూస్తోంది. ఇది మన దేశ బహుళత్వానికి తిరోగమన నిర్ణయం. 2014లో ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసిన మోదీ ప్రభుత్వం 8 ఏళ్లపాటు సుదీర్ఘ నిరీక్షణతో దేశంలోని యువతపై చేసిన క్రూరమైన దాడిగా పరిణమించిన పథకం అగ్నిపథ్. ఈ పథకం గురించి ప్రభుత్వం ప్రకటించిన మరుక్షణమే దేశంలోని వివిధ ప్రాంతాల్లో అప్పటికప్పుడు పెద్దయెత్తున నిరసనలు, ఆందోళనలు చెలరేగాయంటే ఈ పథకం పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంగా ఉన్నారో అర్థమవుతున్నది. అగ్నిపథ్ పథకాన్ని తక్షణమే రద్దు చేసి, సాయుధ బలగాల్లోకి రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ వెంటనే చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది.

# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి

## రూ.3,00,000/- విరాళం



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పధకానికి పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం పడవ్వర ఉప్పలూరు గ్రామానికి చెందిన పసుపులేటి.అమ్మిరాజు రూ.3,00,000/- విరాళమును దేవస్థానం కార్య నిర్వహణాధికారి వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్ లకు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో ముక్కోటి ఏకాదశి నాడు మేడిద.వరలక్ష్మి పేరున అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా దాతలను దేవస్థానం ఈవో, చైర్మన్ లు అభినందించారు.

# బాధ్యతాయుత పౌరులుగా రాష్ట్ర యువత ఎదగాలి

## బిసిడిఇ చైర్మన్ నేదురమల్లి రామ్‌కుమార్ రెడ్డి




సమావేశంలో ప్రసంగిస్తున్న రామ్ కుమార్ రెడ్డి




ఆంధ్రాయూనివర్శిటీ (విజయభాను న్యూస్): బాధ్యతాయుత పౌరులుగా రాష్ట్ర యువత ఎదగాలని బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్(బిసిడిఇ) చైర్మన్ నేదురమల్లి రామ్‌కుమార్ రెడ్డి అన్నారు.

శుక్రవారం ఉదయం ఏయూ అర్థశాస్త్ర విభాగం సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. నేడు రాష్ట్రంలో సంక్షేమం ప్రజల ముగింటకు చేరువయ్యిందన్నారు. దీనిపై ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ బాధ్యతను విద్యార్థులు నిర్వర్తిస్తూ, సమాజంతో కలసి పనిచేయడం సాధ్యపడుతుందన్నారు. చదవుతో పాటు సంస్కారం, సామాజిక స్పృహను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విదేశాలలో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ పాఠశాల స్థాయి నుంచి భాగంగా ఉంటుందన్నారు. ప్రత్యక్షంగా నేర్చుకునే అవకాశం దీనితో కలుగుతుదన్నారు. దేశంలో తొలిసారిగా ఒక వినూత్న కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, దీనిని విజయవతం చేయాలన్నారు. సమాజం కోసం సానుకూలంగా ఆలోచించే తత్వం విద్యార్థులు కలిగి ఉండాలన్నారు. ప్రత్యక్ష పరిశీలన, పరిజ్ఞానం, అవగాహన ఏర్పడుతుందన్నారు. ప్రజల సంతోషంకోసం ఆలోచించే రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్ జగన్ మోహన రెడ్డి నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, బిసిడిఇ సమన్వయకర్త ఆచార్య ఎన్.ఏ.డి పాల్,బిసిడిఇ సెక్రటరీ, సిఇఓ ఆచార్య ఎం.ఎల్.ఎస్ దేవ్ కుమార్, ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, విశ్రాంత ఆచార్యులు కె.శ్రీరామ మూర్తి, హెచ్.లజపతిరాయ్, అర్థశాస్త్ర విభాగాధిపతి ఆచార్య ఎస్.పుల్లారావు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో పలువురు ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో

# రాష్ట్ర ప్రభుత్వం పూర్తి గా విఫలం




గాజువాక (విజయభాను న్యూస్): నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి గా విఫలం అయ్యిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు,జోన్ -1యువత కోఆర్డినేటర్ రామ్మోహన్ నాయుడు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై విమర్శన బాణాలు సంధించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏవైతే రెండు లక్షల 35 వేల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఇప్పటివరకు ఎవ్వరికీ ఎటువంటి ఉద్యోగ కల్పనా చేయకుండా కాలయాపన చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్రెడ్డి ని నిలదీయడానికి విశాఖపట్నం లో ఉన్న అఖిలపక్ష నిరుద్యోగ యువత అందరితో కలిసి విశాఖపట్నం జీవీఎంసీ గాంధీ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు,జోన్ -1యువత కోఆర్డినేటర్ రామ్మోహన్ నాయుడు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు నిరుద్యోగులు పాల్గొన్నారు.

## అనంతగిరి మండలంలో నాన్-షెడ్యూల్ ఏరియాను

# షెడ్యూల్ ఏరియాలో చేర్పించాలి : జెడ్పీటీసి దీసరి గంగరాజు



అనంతగిరి (విజయభాను న్యూస్) : అనంతగిరి మండలంలో ప్రజల సమస్యలు పరిష్కారం చెయ్యాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు వారి బృందం పాదయాత్ర జనం నీరాజనంతో మండుటెండలో దిగ్విజయంగా కొన్నసాగుతున్న పాదయాత్ర, ఈ సందర్భంగా జడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లాడుతూ 4వ రోజు సీతపాడు, రామచంద్రపూరం, తర్మనవలస,బీటుగరు, సరియపల్లి, ఎగురాళ్ళగరు,దిగురాళ్ళగరు,ఎగుగరువు,లువ్వ, కొత్తవలస, నందకోట,గోంద్రంగిపొడు గ్రామాల్లో 25 కిల్లోమీటర్ల కొన్నసాగుతున్న పాదయాత్ర సీతపాడు నుండి రామ చంద్రపురం బ్రిడ్జి నిర్మాణం చేప్పటాలని,సరియపల్లి చెక్ ఢాం నిర్మాణం చేప్పటాలని ఈ నిర్మాణం చేప్పట్టినట్లైతే 118 ఎకరాల భూమిలో 100 మంది ఆయాకట్టుదారులు ఉన్నారు. బీటుగరు, తర్మనవలస,గ్రామలకు మంచినీటి సౌకర్యం కల్పించడం కోసం హామీ ఇవ్వడం జరిగింది.బీంపోలు నుండి సరియపల్లి వరకు రోడ్డు నిర్మాణం చేప్పటాలని,నందకోట నుండి గుడ్డిమామిడి వరకు రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్లతో పాదయాత్ర కొన్నసాగింది. ఈ కార్యక్రమంలో కిల్లో. మోస్య టోకురు సర్పంచ్,సివేరి. కొండలరావు వెంగడ మాజి సర్పంచ్,సోమేల. నాగులు సిపిఎం మండల కార్యదర్శి జన్ని. సుబ్బారావు గిరిజన సంఘం కార్యదర్శి గిరిజన సంఘం అధ్యక్షుడు జ్యేష్ట. వెంకటరమణ రాళ్ళగెడ్డ వార్డు మెంబర్ జి.సింహచలం ప్రేమకుమార్ టి.నీలయ్య, జి.నీలయ్య,రాజు,లక్ష్మణరావు,మహేష్,అర్జున్ పాదయాత్ర లో పాల్గొన్నారు.

## జగనన్న బాదుడే బాదుడు

# సామాన్యుడు బ్రతుకు కుదేలు

### సీవేరి దొన్నుదొర, తెలుగు దేశం పార్టీ, రాష్ట్ర యస్టీ సెల్ అధ్యక్షుడు







అనంతగిరి, విజయభాను న్యూస్, అల్లూరి సీతరామ రాజు జిల్లా అనంతగిరి మండలం పెద్దబిడ్డ పంచాయితీ మేడపర్తి గ్రామంలో లితెలుగుదేశం పార్టీ ఎస్ టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సివేరి దొన్ను దొర అధ్వర్యంలో...

ప్రస్తుత ప్రభుత్వ పరిపాలన వైఫల్యాల గూర్చి వివరిస్తూ పెట్రోల్,డీజిల్ నిత్యావసర వస్తువుల కరెంట్, బస్ చార్జీలు అధిక ధరలు పెరగడం వలన దీనికి నిర సనగా బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొర్రా సర్పంచ్ అప్పారావు, తెదేపా నాయకులు సోవేరి సుబ్బా రావు సోవేరి వెంకటరావు, శంకర్ నాయుడు, భీమన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# నేడు పలు ప్రాంతాల్లో

# విద్యుత్ కు అంతరాయం



పరవాడ (విజయభాను న్యూస్): నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం ఏర్పాడుతుంది అని పరవాడ సెక్షన్ ఎఇ శేషసాయి తెలిపారు.శుక్రవారం అయన విజయ భాను ప్రతినిథితో మాట్లా డుతూ నేడుపరవాడ సబ్ స్టేషన్ 220/132/33కెవిలో జంగిల్ క్లీరెయిన్స్ లో నిమిత్తం పరవాడ, ఇ.బోనంగి, పి.బోనంగి, గొర్లివానిపాలెం, రావాడ, భరణికం, దేశపాత్రునిపాలెం, వెన్నలపాలెం, కలపాక,వాడచీపురుపల్లి, నాయుడు పాలెం,తిక్కవానిపాలెం,ముత్యాలమ్మపాలెం, దళాయిపాలెం, దోసూరు తథితర ప్రాంతాల్లో 8గంటలు నుండి రెండున్నర గంటలువరకు విద్యుత్ కు అంతరాయం ఏర్పాడుతుంది అని అర్ ఇసియస్ ఎఇ శేషసాయి తెలిపారు.

కావున వినియోగదారులు అందరూ గమనించాలానీ ఈ సందర్భంగా అయన కోరారు.

# విశాఖ అభివృద్ధి కి పూర్తి సహాయ సహకార మందించాలి

### ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కోరిన వీఎంఆర్డీఏ చైర్పర్సన్, విశాఖతూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల వెంకట్రావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): విశాఖ అభివృద్ధి కి పూర్తి సహాయ సహకార మందించాలని ప్రభుత్వ సలహా దారు సజ్జల రామకృష్ణారెడ్డిని వీఎంఆర్డీఏ చైర్పర్సన్, విశాఖతూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల వెంకట్రావు కోరారు. శుక్రవారం విజయవాడ తాడేపల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి, శాలువాతో సత్కరించారు.ఈసందర్భంగా నియోజకవర్గ సమస్యలు,అభివృద్ధి పనులపై వారితో చర్చించారు.చేపడుతున్న పలు అబివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సజ్జల దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె వెంట వైసీపీ సీనియర్ నాయకుడు అక్కరమాని వెంకటరావు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పలనాయుడు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మ వారి ఆలయంలో

# ఘనంగా చండీ హెూమం



అన్నవరం (విజయభాను న్యూస్): కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11 గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను చల్లపల్లి. ప్రసాద్ శర్మ, చిట్టెం.వాసు, చిట్టెం.నగేష్, కూచిబట్ల ప్రసాద్, గాడేపల్లి. ధనరాజ్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వేద పండితుల వేద ఆశీర్వాదములు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు అందజేశారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి







రోగుల కేస్ షీట్ లను పరిశీలించారు. తదుపరి గైనిక్ వార్డు సందర్శించి వార్డులో ఉన్న గర్భిణీ స్త్రీలు, బాలింతలతో మాట్లాడి వారు అందిస్తున్న వైద్యసేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. తరువాత సి.ఎస్.ఆర్ బ్లాక్ లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ పరిశీలించారు.

వార్డుల పరిశీలన అనంతరము మంత్రి ఎ ఎం సి కాన్ఫరెన్స్ హాల్ లో కె.జి.హెచ్ విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొపెసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా కలక్టరు డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో పెద్ద ఆసుపత్రి కె.జి.హెచ్ కు పేషెంట్లు అధిక సంఖ్యలో వస్తుంటారు. చిన్న చిన్న సమస్యలను అధిగమించాలన్నారు. పేషెంట్లు అధికంగా వచ్చినపుడు వత్తిడి ఉంటుందని అయినప్పటికి పేషెంట్లకు ఎంత వరకు మంచి వైద్య సేవలు అందించామన్నది ముఖ్యం అన్నారు. తదుపరి జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్యా శాఖామంత్రి విడదల రజని మాట్లాడుతూ కోవిడ్ సమయంలో అందించిన వైద్యసేవలకు ధన్యవాదాలు తెలిపారు.

కె జి హెచ్ కు వచ్చే రోగులకు మంచి వైద్య సేవలు అందించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయంలో అత్యంత శ్రద్ధ కనపరుస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో వైద్య సేవలకు అత్యధికంగా ప్రతి సంవత్సరము 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు . నాడు - నేడు క్రింద ఆసుపత్రుల అభివృద్ధికి 16 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. ఆసుపత్రులలో అవసరమైన అన్ని సదుపాయాలను, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను కల్పించడం జరిగిందన్నారు. వైధ్యాధికారులు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు తప్పని సరిగా విధులు నిర్వహించాలన్నారు. వైద్య విధ్యను ఎక్కడైనా అభ్యసించినట్లే అదే స్ఫూర్తితో వైద్యులు తాము ఎక్కడకు బదిలీ అయిన సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. కె.జి.హెచ్ కు అత్యాధునిక ఎం.ఆర్.ఐ స్కానింగ్ మెషీన్ ను త్వరలో అందించడం జరుగుతుందన్నారు. రీసెర్చ్ యాక్టీవిటీస్ పై కూడా దృష్టి సారించాలని సూచించారు. అన్ని వార్డులు, పరిసరాలలో శానిటేషన్ ఎపుడూ బాగుండాలన్నారు. ఒ.పిలో పేషెంట్లు ఎక్కువ సేపు వేచి ఉండకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, కె.జి.హెచ్. సూపరింటెండెంట్ డా.మైథిలి, ఎ.ఎం.సి ప్రిన్సిపాల్ డా.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## బైక్ ను ఢీకొన్న ఘటనలో యువకుడికి గాయాలు

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : బైక్ ను ఎదురుగా వస్తున్న వేరొక బైక్ ఢీకొనడంతో యువకుడుకి గాయాలయ్యాయి. ఆనంద పురం మండలం,వెల్లంకి, బొడ్డపాలెం గ్రామానికి చెందిన బూస అప్పల కృష్ణా రెడ్డి, తన స్నేహితుడైనచుక్క బంగార్రెడ్డి కలిసి కౌలువాడ పండుగ కు బైక్ పై వెళ్ళారు. తిరిగి సాయంత్రం వచ్చేస్తుండగా చిప్పాడ దగ్గర కు వచ్చే సరికి ఎదురుగా వస్తున్న వేరొక బైక్ బలంగా ఢీకొనడంతో ఇద్దరు పడిపోవడంతో గాయాలయ్యాయి. దాంతో కృష్ణారెడ్డి తమ్ముడు ముత్యాల రెడ్డి గుర్తించి 108 లో ఎన్ ఆర్ ఐ ఆసుపత్రికి తరలించారు. దీనిపై స్థానికపోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రేపు ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు

భీమునిపట్నం : స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 19 న ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు లో అన్ని రకాల వయస్సుల వారికి,అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా హెూమియో మందులు అనుభవజ్ఞులైన వారితో ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రతీ ఒక్కరూ కోవిడ్ నిబంధనలు ననుసరించి మెడికల్ క్యాంపునకు రావాలనీ అన్నారు. ప్రతీ ఒక్కరూ మాస్క్ ధరించి రావాలని తెలిపారు.

## సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం 28 రోజులకు రూ.1.81 కోట్లు



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు ను కోవిడ్ నిబంధనలు పాటిస్తూ శుక్రవారం నిర్వహించారు. గడచిన 28 రోజులకు గాను సత్యదేవుని హుండీల లెక్కింపు ఆదాయం రూ.1,81,71,567/-(ఒక్క కోటి,యెనభై ఒక్క లక్ష,డభై ఒక్క వేల,ఐదు వందల అరవై ఏడు రూపాయలు) రాగా బంగారం 118 గ్రాములు,వెండి 890 గ్రాములు లభ్యం కాగా విదేశీ కరెన్సీ సింగపూర్ 2 డాలర్లు, యుయస్ఏ డాలర్లు 103,సింగపూర్ డాలర్లు 2,సౌదీ అరేబియా 5 రియాల్స్.కెనడా 35 డాలర్లు తో పాటు కొంత విదేశీ ద్రవ్యము లభ్యమయ్యాయి.ఈ హుండీల లెక్కింపు కార్య క్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఏసి రమేష్ బాబు,పిఆర్వో కొండలరావు మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది,వ్రత పురోహితులు, అర్చకులు,నాయీ బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు భర్తీ చేయాలి - విద్యార్థి,యువజన సంఘాలు డిమాండ్

### ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్ తెలుగు యువత సంఘాలు




విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయాలని విద్యార్థి, యువజన, నిరుద్యోగ సంఘాల ఆధ్వర్యంలో విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఏఐవైఎఫ్ విశాఖ కార్యదర్శి అమర్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర లో అన్న వస్తాడు - జాబు ఇస్తాడు అని, రాష్ట్రంలో నిరుద్యోగ లేకుండా ఉండేదాని కోసం ప్రతి జనవరి ఫస్ట్ కి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నిలువునా నిరుద్యోగులను మోసం చేయడం జరిగిందని అన్నారు. పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా 60 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నేటికి ఒక పోలీస్ ఉద్యోగం కూడా భర్తీ చేయడం లేదని అలాగే డీఎస్సీ తీస్తాను టీచర్ పోస్టుల భర్తీ చేస్తానని చెప్పి దానిని కూడా మోసం చేయడం జరిగిందని అన్నారు. నాడు నేడు పేరుతో కోట్లాది రూపాయలు నోట్లను వెదజల్లి ఖర్చుపెట్టి ఆ స్కూల్స్ లో టీచర్లు లేకుండా చేసినటువంటి గొప్ప ఘణత జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుందని అన్నారు. 35 వేల టీచర్ పోస్టులు ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకపోవడం వలన మొన్న పదవతరగతి పరీక్షలు ఫలితాలలో 10 వ తరగతి విద్యార్థులు రెండు లక్షల పైబడి మంది ఫెయిల్ అవ్వడం జరిగిందని విమర్శించారు. హంగులు, ఆర్భాటాలు,ప్రచారాలు పక్కనపెట్టి సరైన పరిపాలన మన రాష్ట్రంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు అందించాలని డిమాండ్ చేశారు. మాట తప్పను మడమ తిప్పను అని ప్రగల్బాలు పలకటం కాదు ఇచ్చినటువంటి మాటలని అమలు చేయాలని లేకుంటే రాష్ట్రంలో 50 లక్షల మందికి పైబడి ఉన్నటువంటి నిరు ద్యోగ యువత,విద్యార్థి లోకం ఖచ్చితంగా మీ పాలనకు బుద్ధి చేపుతుందదని హెచ్చరిం చారు. తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్మో హన్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయడాన్నీ పక్కనపెట్టి వాలంటరీ పోస్టు సచివాలయం పోస్టులు తీశా రని తమ లెక్కల్లో ఈ ఉద్యో గాలును లెక్కలు చూపించడం సరైన పద్ధతి కాదని అన్నారు. తెలుగు యువత అరకు పార్లమెంటరీ అధ్య క్షులు తాతాజీ మాట్లాడుతూ జగన్ జాబ్ ఎక్కడ ప్రభుత్వ శాఖలో ఉద్యోగాలు ఎందుకు విడుదల చేయడం లేదు మాట తప్పను మడమ తిప్పను అని నిరుద్యోగుల ఓట్లన్నీ నీ ఖాతాలో వేసు కున్నావు. ఈరోజు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల ఎందుకు భర్తీ చేయడం లేదని తెలుగు యువత గా మేము అడుగుతున్నాం. ప్రభుత్వ శాఖలో ఉద్యోగాలు భర్తీ చేసి నిరు ద్యోగలకు న్యాయం చేయకపోతే కచ్చితంగా రానున్న ఎన్నికల్లో నీ ప్రభుత్వానికి గోరి కడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రతన్ కాంత్ ,ఏఐవైఎఫ్ విశాఖ ఉపాధ్యక్షులు ఎన్.మధు రెడ్డి,ఏఐ ఎస్ ఎఫ్ నాయకులు శేఖర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రాము, సునీల్, శ్యామ్ ,కార్తీక్,తేజ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ బాగు చేయడానికి వెళ్లిన వారిపై దాడి

భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఎలక్ట్రికల్ స్తంభం లో కరెంట్ ప్రాబ్లం ఉండడంతో బాగు చేయడానికి వెళ్ళిన వారిపై కొందరు వ్యక్తులు దాడి చేసినట్లు పోలీసులు చెప్పారు. చిట్టివలసకు చెందిన ఎలక్ట్రికల్ ఇంజనీర్ పింకి విజయ్ కుమార్ కు గొల్లల తాళ్ళవలస లో కరెంట్ ప్రాబ్లం ఉందనీ ఫోన్ రావడంతో ఆయన ఎలక్ట్రికల్ లైన్ మేన్,హెల్పర్ లను పంపించారు. వాళ్లు వెళ్లి ఫీజులను కనెక్ట్ చేస్తుండగా గొల్లల తాళ్ళవలస గ్రామానికి చెందిన నమ్మి ప్రవీణ్,కోరాడ సూరిబాబు,గౌతు షేక్,లొడగల పర్సయ్య మరికొందరు లైన్ మేన్,హెల్పర్ మీద దాడి చేసి పని జరగకుండా అడ్డుకున్నారు. దాంతో అసిస్టెంట్ఇంజినీర్ కు ఈ సంగతి చెప్పారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏయూతో మహాబోధి సొసైటీ ఎంఓయూ

### అవగాహన ఒప్పందంపై రెండు సంస్థలు సంతకాలు




ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ప్రతినిధులు

ఆంధ్ర యూనివర్సిటీ (విజయభాను న్యూస్) : ఆంధ్ర విశ్వవిద్యాలయం బెంగళూరుకు చెందిన మహా బోధి సొసైటీ అవ గాహన ఒప్పందం చేసు కుంది. శుక్రవారం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ మహాబోధి సొసైటీ జనరల్ సెక్రటరీ బౌద్ధ భిక్షువు ఆనంద సంతకాలు చేశారు. అనంతరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా ఏయూలో మెడిటేషన్, ధమ్మ సెంటర్‌ను మహాబోధి సొసైటీ ఏర్పాటు చేస్తుంది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆన్‌లైన్ కోర్సులను అందించే విధంగా సిలబస్‌ను రూపొందించాలని సూచించారు. శాంతిని పెంపొందించే దిశగా పనిచేయాలన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరుగుతున్న ప్రగతిని వివరించారు.బౌద్ధ భిక్షువు ఆనంద మాట్లాడుతూ బౌద్ధం అనేక సమస్యలకు పరిష్కారాన్ని చూపుతుందన్నారు. సాంకేతికతను సమాజ ఉపయుక్తంగా వినియోగించాలని, వినాశనానికి ఉపయోగించరాదన్నారు.బుద్ధిని కాలంలోనే బౌద్ధం విశాఖకు చేరిందన్నారు. దేశంలో ఎక్కడా లేనన్ని బౌద్ధ ఆరామాలు, ఆనవాళ్లు ఏపి, తెలంగాణ రాష్ట్రాలలో ఉన్నాయన్నారు.

భవిష్యత్తులో ఏయూతో సంయుక్తంగా డిప్లమో, పిహెచ్‌డిలను అందించే దిశగా కృషిచేస్తామన్నారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ప్రధాన బౌద్ధ బిక్షువు భంతె కస్సప, బౌద్ధ భిక్షువలు ధర్మపాద, సిద్ధానంద, మహాబోధి సొసైటీ నుంచి విజయకుమార్, మాజీ డీజీపీ ఆంజనేయ రెడ్డి, ఏయూ ఆంత్రపాలజీ విభాగ ఆచార్యులు పి.డి సత్యపాల్, డాక్టర్ ఎం.శ్రీనివాస్, వియత్నాం బౌద్ధ పరిశోధకులు పాల్గొన్నారు.

## గృహ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

విశాఖపట్నం, (విజయభాను న్యూస్) : గృహ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలని సిఐటియుఐ నేషనల్ ప్రెసిడెంట్ ఎన్.కనకా రావు డిమాండ్ చేశారు. అంత ర్జాతీయ గృహ కార్మికుల దినోత్స వాన్ని పురస్కరించుకొని విశాఖ పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహ కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. ఇంటి పని కార్మికులు ఎంతో ఓర్పుతో ఇళ్లల్లో పనులు చేయటం ద్వారా ఎవరి పనులను వారు సులువుగా చేసుకుం టున్నారని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో 43 దేశాలు గృహ కార్మికులకు గౌరవప్రదమైన జీవితం గడిపేందుకు కావాల్సిన కనీస వేతనం, సామాజిక సంక్షేమ పథకాలు వర్తించేలా చట్టాలు చేశారని తెలిపారు.

# ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ తో ఒప్పందం

- జిల్లాలో విజయవంతమైతే రాష్ట్రం అంతటా విస్తరణ - రాష్ట్ర పాడిపరిశ్రమ, మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు




శ్రీకాకుళం : జిల్లాలో విజయవంతమైతే రాష్ట్రం అంతటా విస్తరిస్తామని రాష్ట్ర పాడిపరిశ్రమ అభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు వెల్లడించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన ఎంఎస్ స్వామినాదన్ రీసెర్చ్ ఫౌండేషన్ తో పోస్టు హార్వెస్ట్ టెక్నాలజీ పై ఎంఓయు, వ్యవసాయ సలహా మండలి బోర్డు సమావేశంనకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రయోగాత్మకంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో సుమారు 900 కిలో మీటర్లు కలిగి తీర ప్రాంతం ఉందన్నారు. ఇంత తీర ప్రాంతం ఉన్న రాష్ట్రంలో రెండు హార్బర్ లు ఉన్నాయని, ఎపి రాష్ట్రం కంటే తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లో ఎక్కువ హార్బర్ లు ఉన్నాయని, రాష్ట్రంలో ఇప్పటికే నాలుగు హార్బర్ లు అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. హార్బర్ల పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో బుడగట్లపాలెంలో హార్బర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విజయనగరం జిల్లాలో చింతపల్లి వద్ద ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంఎస్ స్వామినాదన్ రీసెర్చ్ ఫౌండేషన్ తో పోస్టు హార్వెస్ట్ టెక్నాలజీ పై ఎంఓయు కుదుర్చుకున్నట్లు చెప్పారు. ప్రయోగాత్మకంగా 5 గ్రామాల్లో చేపడుతున్నట్లు వివరించారు. ఇందులో ఇచ్ఛాపురం మండలంలో డొంకూరు గ్రామం, గార మండలంలో బందరువానిపేట, పోలాకి మండలంలో ఉప్పుడుపేట, సంతబొమ్మాళి మండలంలో బావనపాడు, వజ్రపుకొత్తూరు మండలంలో నువ్వులురేవు గ్రామాలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఒప్పందం ఒక మంచి అవకాశమని మత్స్యకారులు డొమెస్టిక్ మార్కెటింగ్ అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మినీ రిటైల్ ఔట్ లెట్లుకు 50 శాతం సబ్సిడీ ఇస్తామని చెప్పారు. ఏ మహిళా క్రింద కూర్చొని చేపలు అమ్మకాలు జరపకూడదని జెడికి చెప్పారు. శ్రీకాకుళం జిల్లా మత్స్యకారులకు అదనపు సబ్సిడీని పెంచి వారిని ప్రోత్సహించాలన్నారు. ప్రతీ మత్స్యకార గ్రామాల్లో మత్స్యకార భవనాలు ఉండాలన్నారు. ఎండిన చేపలు తయారు చేసేందుకు సోలార్ డ్రై మిషన్లు ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని జెడిని ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లా రాష్ట్రంలోనే ఒక మోడల్ జిల్లాగా ఉంటుందన్నారు.

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ ఎంఎస్ స్వామినాదన్ రీసెర్చ్ ఫౌండేషన్ తో పోస్టు హార్వెస్ట్ టెక్నాలజీ పై ఎంఓయు కుదుర్చుకున్నట్లు చెప్పారు. జిల్లాలో మత్స్యకారులు వలసలు నివారణకు మంచి అవకాశమన్నారు. ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రయోగాత్మకంగా 5 గ్రామాల్లో చేపడుతున్నట్లు వివరించారు. ఇందులో డొంకూరు, బందరువానిపేట, ఉప్పుడుపేట, బావనపాడు, నువ్వులురేవు గ్రామాలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఆ గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ వారికి సోలార్ డ్రై మిషన్ లో ఎండబెట్టేందుకు సహకారం అందించాలని కోరారు. వాటిని అంతర్జాతీయ స్థాయిలో విక్రయించే విధంగా తయారుచేస్తారని వివరించారు. ఆ విధానంను స్థానిక మత్స్యకారులు నేర్చుకుంటే జిల్లా నుండి వివిధ ప్రాంతాలకు విక్రయాలు జరపొచ్చని పేర్కొన్నారు. ఒప్పందం ఒక మంచి అవకాశమన్నారు. జిల్లాలో పేద మత్స్యకార కార్మికులు ఉన్నారని, ఇక్కడ నుంచి వేరే ప్రాంతానికి వలస వెళుతున్నారని, ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ తో ఒప్పందం వలన జిల్లాలోనే ఉండి మత్స్య సంపదను వినియోగించుకోవచ్చని తెలిపారు. శాసన మండలి సభ్యులు దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో 8 నియోజకవర్గాలు ఉండగా ఇందులో 7 నియోజకవర్గాల్లో తీర ప్రాంతం ఉందన్నారు. మత్స్యకారులకు శిక్షణ ఇస్తే మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. పాతపట్నం శాసన సభ్యులు రెడ్డి శాంతి మాట్లాడుతూ ఈ ప్రాంతం నుండి అండమాన్ ను కు వలస వెళుతున్నట్లు చెప్పారు. మత్స్యకార కుటుంబాలకు తగిన సౌకర్యాలు కల్పిస్తే ఇక్కడే ఉంటారన్నారు.

వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు నేతాజి మాట్లాడుతూ మత్స్య శాఖ ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ తో ఎంఓయు ఒప్పందం కుదుర్చుకోవడం గొప్ప అవకాశమని వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ తో మొట్టమొదటి ఒప్పందమని చెప్పారు. ఈ కార్యక్రమంపై అందరూ దృష్టి సారించాలని కోరారు. శ్రీకాకుళం జిల్లాలో బాగా చేస్తే రాష్ట్రంలోని అన్ని తీర ప్రాంత జిల్లాలు అమలు చేస్తారని చెప్పారు.

**ఎంఎస్ స్వామినాథన్ ఫౌండేషన్ ఇడి**

డాక్టర్ హరిహరన్ మాట్లాడుతూ జిల్లాలో 193 కిలో మీటర్లు తీర ప్రాంతం ఉందన్నారు. పోస్టు హార్వెస్ట్ టెక్నాలజీ అభివృద్ధి చెందింతే రాష్ట్రంలోనే శ్రీకాకుళం జిల్లా చేపల హబ్ గా ఉంటుందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా నుండి అన్ని ప్రాంతాలకు సరఫరా చేయవచ్చని తెలిపారు. మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ కు సంబంధించి డాక్టర్ సుబ్రహ్మణ్యం రాష్ట్రంలో ఉన్న మత్స్య సంపదపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ కు చెందిన డాక్టర్ వెలిమిజి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా రాష్ట్రంలో ఒక మోడల్ జిల్లాగా పేర్కొనవచ్చునని వివరించారు. పోస్టు హార్వెస్ట్ టెక్నాలజీ పై పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మత్స్య శాఖ జెడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంఎస్ స్వామినాదన్ రీసెర్చ్ ఫౌండేషన్ తో ఒప్పందం వలన జిల్లాకు మేలు చేరుకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మత్స్యకారులకు ట్యాబ్సు అందజేశారు.




**వ్యవసాయ సలహా మండలి బోర్డు సమావేశం**

అనంతరం వ్యవసాయ సలహా మండలి బోర్డు సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ ఈ క్రాపింగ్ తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ఈ క్రాపింగ్ పై రైతుల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల స్థాయిలో నెలలో 13వ తేదీ నాటికి విఆర్ఓలు, మండల అగ్రికల్చర్ అధికారులు సమావేశాలు నిర్వహించాలన్నారు. ముందుగా గ్రామ స్థాయిలోనే సమావేశాలు ఏర్పాటు చేస్తే అక్కడ సమస్యలు జిల్లా స్థాయిలోను తెలియజేయవచ్చునని వివరించారు.

ఎస్ఇ డి. తిరుమలరావు మాట్లాడుతూ జూలై రెండవ వారంలో వంశధార నుండి సాగునీరు విడుదల చేస్తామన్నారు.

మడ్డువలస నుండి జూలై రెండవ వారంలో నీరు విడుదల చేస్తామని ఎస్ఇ సుధాకర్ చెప్పారు.

ఈ సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి నరసన్నపేట శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం విజయ సునీత, డిసిసిబి అధ్యక్షులు కరిమి రాజేశ్వరరావు, పట్టుపరిశ్రమ సహాయ సంచాలకులు అలజంగి విక్టర్ సాల్మన్ రాజు, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, ఉద్యాన వన శాఖ సహాయ సంచాలకులు ప్రసాదరావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జయంతి, ఎపిఎంఐపి పిడి జమదగ్ని, వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, జిల్లా మత్స్యకార సంఘాలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సారా వ్యాపారం మాత్రమే తెలిసిన బొత్సకు... విద్యాశాఖా?

తెదేపా అధినేత చంద్రబాబు



నెల్లిమర్ల: 'క్విట్ జగన్.. సేవ్ ఆంధ్రా'.. నినాదంతోనే ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగాలు వస్తాయని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఉత్తరాంధ్రపై విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి పెత్తనం ఏంటి? అని ప్రశ్నించారు. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో నిర్వహించిన రోడ్ షోలో చంద్రబాబు మాట్లాడారు. నిత్యావసరాల ధరలు పెంచి పేదలను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. మంత్రి బొత్స సత్యనారాయణకు సారా వ్యాపారం మాత్రమే తెలుసునని.. అలాంటి వ్యక్తి రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. తనకు ఎలాంటి పదవులు అక్కర్లేదని.. రాష్ట్రం కోసమే తన బాధంతా అని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాయతీపరుడైన అశోక్ గజపతిరాజును ఈ ప్రభుత్వం వేధిస్తోందని.. ఎన్నిరకాలుగా ఇబ్బంది పెట్టినా అశోక్ ధైర్యంగా నిలబడ్డారని చెప్పారు. మేం టిడ్కో ఇళ్లు కట్టాం.. వాటిని లబ్ధిదారులకు సీఎం జగన్ ఇచ్చారా? అని ప్రశ్నించారు. తెదేపా కార్యకర్తలకు స్థలాలు, ఇళ్లు ఇవ్వడం లేదని, ఇళ్లు కట్టుకున్న వారికి బిల్లులు ఇవ్వడం లేదని ఆక్షేపించారు. ఈ రాష్ట్రాన్ని బాగు చేసే శక్తి దేవుడు తనకిచ్చాడని.. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు. విజయనగరం జిల్లాకు చెందిన తెదేపా నేతలతో పెద్ద సంఖ్యలో ప్రజలు రోడ్‌షోకు హాజరయ్యారు.

## ఏపీలో కొత్త బార్ పాలసీ...
## మూడేళ్ల కాలపరిమితితో లైసెన్స్‌లు



అమరావతి: ఏపీలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి కొత్త బార్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. మూడేళ్ల కాలపరిమితితో కొత్త బార్ లైసెన్స్‌లు జారీ చేయనున్నారు. కొత్త పాలసీలో లైసెన్స్ ఫీజుతో పాటు నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఏడాదికి 10శాతం మేర పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మద్యం నియంత్రణ విధానంలో రాష్ట్రంలో ఉన్న 840 బార్లకు మాత్రమే లైసెన్సుల పునరుద్ధరణ చేస్తామన్న ప్రభుత్వం,,, ప్రస్తుతం ఉన్న బార్లు ఒకే చోట కేంద్రీకృతం కాకుండా కొత్త పట్టణ ప్రాంతాలకూ విస్తరించేలా లైసెన్స్‌ల హేతుబద్ధీకరణ చేపట్టనుంది. . పట్టణ ప్రాంతాలు, మున్సిపల్ కార్పొరేషన్లు, నగర పంచాయతీల్లో ఎన్ని బార్లు ఉండాలో ఆబ్కారీశాఖ కమిషనర్ నిర్ణయిస్తారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకున్న వ్యక్తి మున్సిపల్ కార్పొరేషన్‌లో 10 కిలోమీటర్లు, మున్సిపాలిటీలో 3 కిలోమీటర్ల పరిధిలో ఎక్కడైనా బార్ పెట్టుకోవచ్చని స్పష్టం చేసింది.

**బార్ లైసెన్స్‌ల గడువు రెండు నెలలపాటు పొడిగింపు**

ఆంధ్రప్రదేశ్‌లో బార్ లైసెన్సులను మరో రెండు నెలలపాటు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెలాఖరుతో లైసెన్సుల గడువు ముగుస్తుండటంతో జులై 1 నుంచి ఆగస్టు 31 వరకూ లైసెన్సుల గడువు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అయితే, లైసెన్సులు పొడిగించిన కాలానికి నిర్దేశిత ఫీజులు చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. జూన్ 27న నిర్దేశిత లైసెన్సు ఫీజులు చెల్లించాలని బార్‌ల యాజమాన్యానికి సూచనలు జారీ చేసింది. 2022 సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్ పాలసీ అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**- అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ -**

శ్రీకాకుళం : జిల్లాలో ప్రభుత్వ కట్టడాలకు అవసరమైన సిమెంట్ సిద్ధంగా ఉన్నప్పటికీ నిర్మాణాలలో జాప్యం జరగటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇంజినీర్లకు లక్ష్యాలను నిర్దేశించినప్పటికి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని, అటువంటి వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ చేపడుతున్న నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ పర్యవేక్షక, కార్యనిర్వాహక, ఉప కార్యనిర్వాహక,సహాయ ఇంజినీర్లతో టెలీ కాన్ఫరెన్సు శుక్రవారం కలెక్టర్ చాంబరులో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కట్టడాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. దీనిపై ప్రతి శనివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిన్నారని కలెక్టర్ గుర్తుచేశారు. ఈ విషయాన్ని ప్రతి ఇంజినీర్ గుర్తుంచుకొని వారికి అప్పగించిన పనులను సకాలంలో పూర్తిచేయాలని కోరారు. జిల్లాలో చేపడుతున్న ప్రభుత్వ కట్టడాలకు అవసరమైన సిమెంట్ సిద్ధంగా ఉందన్నారు. అయినప్పటికీ జిల్లాలో 300 చోట్లకు పైగా నిర్మాణపు పనులు ప్రారంభం కాలేదన్నారు. ఈ విషయంలో ఇంజినీర్లు ప్రత్యేక శ్రద్ద వహించి నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించాలని కోరారు. బాగా పనిచేసిన అధికారులను అభినందిస్తూనే పనిచేయని అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యల పేరుతో పనుల్లో జాప్యం జరుగుతోందని, కావున ఇకపై ఒక కంట్రోల్ రూమును ఏర్పాటుచేసి, సమస్యలను పరిష్కరించేలా కంట్రోల్ రూమ్ పనిచేయాలని పర్యవేక్షక ఇంజినీరును కలెక్టర్ ఆదేశించారు. ఇకమీదట అధికారులు అందరూ సమన్వయం చేసుకొని పనుల పురోగతికి సహరించాలని కలెక్టర్ కోరారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలి

శ్రీకాకుళం: అంతర్జాతీయ యోగ దినోత్సవ ఏర్పాట్లు బాగా చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ దినోత్సవ కార్యక్రమానికి అంతా సిద్దంగా ఉండాలన్నారు. జూన్ 21వ తేదీన ఉదయం 6 గంటలకు నిర్వహించబడుతుందని చెప్పారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించబడునని, ఈ కార్యక్రమానికి అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పోస్టల్ ఆవిష్కరణలో డాక్టర్ బి. రాణి, డా. సీతామహాలక్ష్మి, డా ఉత్తంరాజు, డాక్టర్ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.



## దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో జరగని సంక్షేమం, అభివృద్ధి మన రాష్ట్రంలో జరుగుతుంది

### - జిల్లా ఇంచార్జ్ మంత్రి విడదల రజని



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో ఇళ్ళు లేని ప్రతి ఒక్క పేదవాడికి ఇళ్ళు నిర్మించడమే జగనన్న ఆశ...ఆశయం అని వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని అన్నారు. మధురవాడ నగరంపాలెం రోడ్లో జరిగిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసారు. ప్రజాసంకల్పయాత్రలో జగనన్న ఇచ్చిన హామీలలో 95 శాతం పూర్తిచేసారని అన్నారు. అడ్డంకులను అధిగమించి ముఖ్యమంత్రి పేదల సొంతింటి కలను సాకారం చేశారన్నారు. దివంగత నేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ 108 వాహనాలతో పాటు ముఖ్యమంత్రి జగన్ సర్కారు అమలు చేస్తున్న అమ్మఒడి, రైతు భరోసా వంటి పథకాలు ప్రజల మన్నలను పొందాయన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో జరగని సంక్షేమం, అభివృద్ధి మన రాష్ట్రంలో జరుగుతుందన్నారు. విశాఖ జిల్లాలో సుమారు లక్షాముప్పైవేలు ఇళ్ళు పేదలకు కట్టి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రణాళిక రూపొందించిరని అన్నారు. మధురవాడ 5, 7 వార్డులలో సుమారు 8 వేల మందికి ఇళ్ళు పట్టాలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇళ్ళు సొంతంగా , నచ్చినట్టు నిర్మాణం చేసుకోవాలని, లేదంటే, ప్రభుత్వమే కట్టించి ఇస్తుందని అన్నారు.... భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేదల కల నెరవేర్చేందుకు పట్టణాలలో పేదలకు ఇళ్ళు నిర్మాణాలకు ప్రణాళిక రూపొందించారని అన్నారు. ఎంతో విలువైన ఇళ్ల పట్టాలను రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా ప్రభుత్వమే పూర్తి చేసి ఇస్తున్నట్టు తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.విశ్వనాథన్, భీమిలి ఆర్. డి. ఓ భాస్కర్ రెడ్డి, వార్డ్ అధ్యక్షులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ నిషేధం పై సృజనాత్మకతలను తెలపండి

### - "బహుమతులు గెలవండి"

### ప్లాస్టిక్ రహిత విశాఖలో భాగస్వాములు కండి

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ




విశాఖపట్నం (విజయభాను న్యూస్): ప్లాస్టిక్ నిషేధంపై మీలో ఉన్న సృజనాత్మకమైన సలహాలను, సందేశాలను, కళలను తెలియజేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం నందు ఆయన ఛాంబర్లో ఏర్పాటు చేసిన పాత్రికేయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ పాత్రికేయులతో మాట్లాడుతూ నగరంలో పూర్తిగా ప్లాస్టిక్ ను నిషేధించాలని అందుకు అన్ని స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారులు, వినియోగదారులు, నగర ప్రజలు సహకరిస్తున్నారని తెలిపారు. నగరంలో ఇంకా అక్కడక్కడ ప్లాస్టిక్ కనిపిస్తుందని, దానిని కూడా పూర్తిస్థాయిలో అదుపు చేసేందుకు కృషి చేస్తున్నామని, పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు, వివిధ కార్యాలయాలలో వారి వారి ప్రాంగణాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి చెప్పాలంటూ, వారి వారి సంస్థలలో విధులు నిర్వహిస్తున్న వారందరికీ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుగా వస్త్ర లేదా నార సంచులనే వాడేటట్లు అవగాహన కల్పించే దిశలో వారందరికీ వస్త్ర లేదా నార సంచులను ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. అందుకు మీడియా ప్రతినిధులు అందరూ మీ ప్రచార మాధ్యమాల ద్వారా నగర ప్రజలకు తెలియపరచాలన్నారు.

ప్లాస్టిక్ నిషేధం పై అపరాధ రుసుం వసూలు చేయడం మా అభిమతం కాదని, ప్లాస్టిక్ నిర్మూలనే లక్ష్యమని తెలిపారు. ప్లాస్టిక్ రహిత విశాఖే ధ్యేయంగా జివిఎంసి యంత్రాంగం కృషి చేస్తుందన్నారు.

ఈ విషయమై ప్రజలు కూడా పూర్తీ సహకారం అందించాలన్నారు. సృజనాత్మకత కలిగిన వారెవరైనా ప్లాస్టిక్ నిషేధంపై గేయాలు, నినాదాలు, రూపకాలు, నాటకాలు, వ్యాసాలు, కథలు, కథనాలు, డ్రాయింగ్ మొదలైన రూపాలలో సృజనాత్మకమైనటువంటి వాటిని ఈ ఇ-మెయిల్ i.e gvmccontests@gmail.com గానీ, 9666909192 ఫోన్ నెంబర్ కు వాట్సాప్ లో పంపినట్లయితే వాటిలో ఎంపిక చేసి మంచిగా ఉన్న వాటికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. అనంతరం కమిషనర్ ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయంగా ఉపయోగపడే వస్తువులను ప్రదర్శించారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన కె.కె రాజు

సీతమ్మధార (విజయభాను న్యూస్): విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఈరోజు నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరి ఆరోగ్యం భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారని ఈ క్రమంలో వైద్య ఆరోగ్య శాఖలో ఎప్పటికప్పడు సమీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు.



ఈ రోజు విశాఖ ఉత్తర నియోజకవర్గం లో 14 మంది లబ్ధిదారులకు లబ్ధిదారులకు సుమారు 5,23,000 రూపాయలు విలువగల చెక్కులను అందజేయడం జరిగిందని అన్నారు. వైద్యం కోసం వెయ్యి రూపాయల పైబడిన ప్రతి ఒక్కరికి ఆరోగ్యశ్రీ ద్వార వైద్యం అందించేందుకు ఈ ప్రభుత్వం అవకాశం కల్పించిందని , ఆ వ్యాధి ఒకవేళ ఆరోగ్యశ్రీ పరిధిలో లేకపోతే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనూక్, అల్లు శంకర్ రావు, కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ళ శ్రీనివాస్,కిరణ్ రాజు,నీలి రవి, పైడి రమణ, రత్నాకర్, డైరెక్టర్స్ ఆళ్ళశివ గణేష్,రాయుడు శ్రీను, నూకరాజు, కిరణ్, షేక్ బాబ్జి రామలక్ష్మి, వరలక్ష్మి, సుశీల,అమ్మాజీ, ఆదిలక్ష్మి, రాజకుమారి, రాజేష్,సునీల్, తదితరులు పాల్గొన్నారు.

### గీతం అంతర్జాతీయ చెస్‌పోటీలు

## టైటిల్ విజేతగా రష్యా గ్రాండ్ మాస్టర్ సాచెకో

సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) : ప్రపంచ చదరంగ సమాఖ్య (ఫైడ్) మరియు అఖిల భారత చదరంగ సమాఖ్య పర్యవేక్షణలో ఆంధ్ర చదరంగ సంఘం గత వారం రోజులుగా నిర్వహిస్తున్న గీతం యూనివర్సిటీ 3వ వైజాగ్ గ్రాండ్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ చెస్ టోర్నమెంట్-2022 పోటీలు శుక్రవారం ముగిశాయి. రష్యాకు చెందిన గ్రాండ్ మాస్టర్ సాచెకో ప్రత్యర్థి తజికిస్తాన్ క్రీడాకారుడు గ్రాండ్ మాస్టర్ అమంటోవ్ ఫరూఖ్ పై 8.5 పాయింట్ల ఆధిక్యంతో విజయం సాధించి గీతం యూనివర్సిటీ 3వ వైజాగ్ గ్రాండ్ మాస్టర్స్ ఇంటర్నేషనల్ చెస్ టోర్నమెంట్-2022 టైటిల్‌ను కైవశం చేసుకున్నాడు. వివిధ దేశాలకు చెందిన గ్రాండ్ మాస్టర్‌లు పాయిచెడ్ లూకా (జార్జియా) ద్వితీయ స్థానంలో నిలవగా స్తుపక్ కిరీల్ (బెలారస్) మూడో స్థానంలో నిలిచాడు. హర్ష భరత్‌కోటి (భారత్),ఎస్.నితిన్ (భారత్), మిత్రభా గుహ (భారత్) తరువాత వరుస స్థానాలలో నిలిచారు. "సి"కేటగిరి విభాగం పోటీలలో భారత్‌కు చెందిన గోవా క్రీడాకారుడు షిరోడ్కర్ ఆయుష్ ప్రథమ స్థానంలో, తమిళనాడుకు చెందిన వి.రాఘవ్ ద్వితీయ స్థానంలో శ్రీలంక క్రీడాకారుడు గణశీలన్ జె.డోరిసన్ తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకు గీతం ప్రొ.వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, ఆంధ్ర చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి.వి.శర్మ, కార్యదర్శి ఎస్.భీమారావు, గీతం క్రీడా విభాగం డైరక్టర్ అరుణ్‌కార్తిక్ హజరై విజేతలకు బహుమతులు అందజేశారు.



## ప్లాస్టిక్ నిషేధం పై ఎల్.పి.జి. గ్యాస్ సంస్థల వారితో సమీక్ష



విశాఖపట్నం, (విజయభాను న్యూస్): ప్లాస్టిక్ నిషేధం పై జివిఎంసి చేస్తున్న కృషికి పలు సంస్థల సహకారం అందిస్తున్నారని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో సౌత్ ఏషియన్ ఎల్.పి.జి ప్రైవేట్ లిమిటెడ్ ఎం.డి సంజయ్ కె. గుహతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం పై జివిఎంసి చేస్తున్న కృషికి పలు సంస్థలు ముందుకు వచ్చి వివిధ రకాలుగా సహకారం అందిస్తున్నాయని తెలిపారు. సౌత్ ఏషియన్ ఎల్.పి.జి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎం.డి. ఇ.సి.ఓ. మాట్లాడుతూ నగరం లో ప్లాస్టిక్ నిషేధంపై జివిఎంసి చేస్తున్న కృషికి ఎంతో మంచి స్పందన వచ్చినదని కమిషనర్ ను అభినందించారు. అలాగే, తమ కంపెనీ తరఫున సహకారం అందించేందుకు కోర్పరేట్ సామాజిక బాధ్యత నిధి (సి.ఎస్.ఆర్.) కింద క్లాత్ బ్యాగులు అందిస్తామని, అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

ప్లాస్టిక్ నిషేధం పై జివిఎంసి చేస్తున్న ప్రయత్నంలో పాలుపంచుకుంటామని కమిషనర్ కు తెలిపారు. సౌత్ ఏషియన్ ఎల్.పి.జి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు ప్లాస్టిక్ నిషేధనకు వారి తోడ్పాటును అందించినందుకు కమిషనర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్నిపథ్ పథకం పై విపక్షాల కుట్రలో భాగస్వాములు కాకండి

### - యువతకుఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ పిలుపు



విశాఖపట్నం(విజయభాను న్యూస్): త్రివిధ దళాల్లో యువత ప్రవేశం కోసం కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన అగ్నిపథ్ పథకంద్వారా , ఆర్మీ లో చేరాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతను ప్రక్కద్రోవ పట్టించాలని విపక్షాలు పాల్పడుతున్న కుట్ర లో యువత భాగసామ్యం కావద్దని రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ పివియన్ మాధవ్ ఒక ప్రకటనలో కోరారు. యువతలో దేశ భక్తిని పెంపెందించే పథకంగా దీనిని గుర్తించాలన్నారు. ప్రధాని మోడీ ప్రభుత్వం లో దేశఖ్యాతి పెరగడంతో పాటు, అన్ని రంగాలలో అభివృద్ధి సాదించిందన్నారు.మోడీని ఎదుర్కొనే దమ్ము లేని విపక్షాలు, కుట్ర పూర్వకంగా యువతను రెచ్చగొట్టి దేశ సంపదను నాశనం చేస్తున్నారని విమర్శించారు.. అగ్నిపథ్ పథకం ద్వారా ఆర్మీలో చేరనున్న పదో తరగతి అగ్ని వీరులకు నాలుగేళ్ల సర్వీస్ తర్వాత 12వ తరగతి సర్టిఫికెట్ మంజూరు చేయడంతో పాటు, పై చదువులు చదివేందుకు దోహద పడుతుందని, అలాగే అగ్నివీరులకు ఆర్థిక పాకేజ్ బ్యాంకు రుణాలతో పారిశ్రామిక వేత్తలయ్యే అవకాశం, కేంద్ర సాయుధ దళాలు,రాష్ట్ర పోలీసు శాఖల్లోనూ ప్రధాన్యత,ఇతర రంగాల్లోనూ మంచి అవకాశాలు వంటివి ఉంటాయని యువత గ్రహించాలని పేర్కొన్నారు. ప్రజా సంపదను విధ్వంసం చేయడం ద్వారా దేశ సంపదను నాశనం చేస్తున్నారని , ప్రతి పక్ష పార్టీలు పాల్పడు తున్న ఈ దుశ్చర్యలలో పాల్గొని భవిష్యత్ ను అంధకారం చేసుకోవద్దని యువతను ఎమ్మెల్సీ మాధవ్ ఓ ప్రకటనలో కోరారు .

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com